


ఆకట్టుకున్న..సిల్క్ చీర!

ఎప్పుడో బ్రిటీష్ కాలం నాటి రోజుల్లో పెద్దాపురంలో సిల్క్ పట్టు చీరలకు ఎంతో ప్రసిద్ధి చెందింది. ఆరోజుల్లో అంటే 1913లో పెద్దాపురంలో శ్రీలక్ష్మీ సిల్క్ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్స్ పేరుతో ఓ పెద్ద సిల్క్ ఫ్యాక్టరీయే ఉండేది. దేశంలోనే నాణ్యమైన వస్త్రాలకు ఇక్కడ పెట్టింది పేరు. సిల్క్ పట్టు చీరలకు, పంచె లకు కేరాఫ్‌గా మారింది. తర్వాత శ్రీలక్ష్మీ సిల్క్ ఫ్యాక్టరీ మూడు దశాబ్దాల కిందటే మూతపడింది. కానీ పట్టు వస్త్రాల తయారీ మాత్రం ఇప్పటికీ కొనసాగుతోంది. నాణ్యతకు పెట్టింది పేరుగా ఉన్న పెద్దాపురం సిల్క్ పట్టు చీరలకు ఇప్పుడు జాతీయ అవార్డు లభించింది. కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సోమవారం ఢిల్లీలో వన్ డ్రిస్టిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద ఈ అవార్డు అందుకున్నారు..





అవార్డు అందుకుంటున్న కలెక్టర్

5



ధైర్యంగా ఉండండి.. మేమున్నాం!

చదువుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద కుటుంబాలకు చెందిన బాలికలు, యువతలు లైంగికంగా వేధింపులకు గురై మానసికంగా క్షోభకు గురికావడం బాధాకరం. న్యాయం జరుగుతుందో లేదోనన్న సంశయం, పరీక్షలో ఫెయిల్ చేస్తారేమో, శిక్షణలో ఇబ్బందులు కలిగిస్తారేమోనన్న భయాలతో వేధింపులకు గురైన విద్యార్థినులు, ఉద్యోగినులు పై అధికారులకు ఫిర్యాదు చేయకుండా మౌనంగా వారిలో వారే కుమిలిపోతున్నారు. అమ్మాయిలు ధైర్యంగా ఉండాలి.. తప్పుచేసిందెవరైనా ధైర్యంగా ఎదుర్కోవాలి.. మీకు మేమున్నాం అంటూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల అనుబంధమైన జీజీహెచ్‌లో పారా మెడికల్ విద్యార్థినుల లైంగిక వేధింపుల ఘటనపై ఆమె స్పందించారు. విద్యార్థులను సోమవారం కలిసి వారికి ధైర్యం చెప్పారు. - వివరాలు 5లో



చెత్తగించారు!

విద్యుత్ ప్లాంట్ కేరాఫ్ రామేశంమెట్ట?



చెత్త కనిపించదంతే..

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీలు కలిపి 11 వరకు ఉన్నాయి. వీటి పరిధిలో రోజూ భారీగా చెత్త పోగ వుతోంది. నిత్యం ఈ చెత్తంతా మునిసిపల్ సిబ్బంది నగరాలు, పట్టణాలకు దూరంగా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు.ఈ మేరకు వందల కొద్దీ వాహనాలు, ఉద్యోగులు అవసరమవు తున్నారు. ఇలా పోగవుతున్న చెత్తతో డంపింగ్‌యార్డులు చిన్నపాటి కొండలను తల పిస్తున్నాయి. ప్రభుత్వం ఆ చెత్తం టిని ఒక చోటకు తరలించి విద్యుదుత్పత్తిని చేపట్టేలా కొత్త ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రాజెక్టు రూ.370 కోట్లతో పట్టాలెక్కించాలని నిర్ణయించింది.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.370 కోట్లతో నిర్మించనున్న చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రాజెక్టు గాల్లో పడింది. తొలుత ఖరారు చేసిన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బలబద్రపురంలో ప్రాజెక్టు రద్దయి పోయింది. బలబద్రపురంలో ఇప్పటికే గ్రాసిం కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడు తున్న నేపథ్యంలో విద్యుత్ తయారీ ప్రాజెక్టును స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అటు మునిసిపల్ మంత్రికి ఇప్పటికే తన అభ్యంతరాలు వివరించారు. దీంతో బలబద్రపురంలో ప్రాజెక్టు ఉపసంహరించుకోవాలని అధికారులు నిర్ణయించారు.ఈ ప్రాజెక్టుకు కాకినాడ జిల్లా పెద్దాపురం పెద్దాపురం రామేశంమెట్ట అనువు గా ఉంటుందని భావిస్తున్నారు.ఎమ్మెల్యే రాజప్ప సైతం ఇక్కడ దీని ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడే విద్యుత్ తయారీ ప్రాజెక్టు ఏర్పాటుకు అధికారులు మొగ్గు చూపుతున్నారు. దీంతో మునిసిపల్ మంత్రి నారాయణ,కాకినాడ జిల్లా కలెక్టర్ కలిసి నేడో,రేపో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

13 నగరాలు.. వెయ్యి టన్నుల చెత్త

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 11 మునిసిపాలిటీలతో పాటు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని మరో 11 కార్పొరేషన్లు, మునిసిపాలిటీలను కలిపి కాకినాడ- రాజమహేంద్రవరం క్లస్టర్‌గా ప్రభుత్వం ప్రతిపాదించింది. ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమలో కలిపి రోజుకు 950 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్టు లెక్కలు కట్టింది.అత్యధికంగా ఉమ్మడి తూర్పు పరిధిలోని కాకినాడ కార్పొరేషన్‌లో రోజుకు 144 టన్నులు, రాజమహేంద్రవరం కార్పొరేషన్ 160, పిఠాపురం 26, పెద్దాపురం 25, సామర్లకోట 23, రామచంద్రపురం 23, మండపేట 26, ముమ్మిడివరం 11, అమలాపురం 30, నిడదవోలు 22, కొవ్వూరు 26 మునిసిపాలిటీల పరిధిలో దాదాపుగా 30 టన్నుల చొప్పున చెత్త రోజువారీ వస్తోంది. ఈ చెత్తంటిని ఒక చోటకు చేర్చి రోజుకు 12 మెగావాట్ల వరకు విద్యుదుత్పత్తి చేయవచ్చని తేల్చారు.12 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్‌కు రూ.370 కోట్ల వరకు ఖర్చవుతుండగా ప్రభుత్వం పైసా పెట్టుబడి పెట్టకుండా ప్రైవేటు కంపెనీయే భరించేలా ఇటీవల నిర్ణయం తీసుకుంది. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే కంపెనీయే ఈ మొత్తం భరించేలా టెండర్లు పిలిచింది. ఎంపికైన సంస్థ ఈ మొత్తం భరిస్తే ప్రభుత్వం తరఫున చెత్త ఇవ్వడం, ఉత్పత్తయిన విద్యుత్ 25 ఏళ్ల పాటు సదరు కంపెనీయే సొంతంగా విక్రయించుకునే వెసులుబాటు కల్పించింది.ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వానికి భారం లేకుండా రెండు కార్పొరేషన్లు, తొమ్మిది మునిసిపాలిటీల్లో చెత్తంతా బయటకు వెళ్లిపోనుంది.

తొలుత బలభద్రపురమే కానీ..

ఈ ప్రాజెక్టుకు అత్యంత అనువైన ప్రాంతంగా మూడు నెలల కిందట అనపర్తి నియోజకవర్గాన్ని గుర్తించారు. బిక్కవోలులో 12 ఎకరాలు, బలబద్రపురంలో 20 ఎకరాలను అధికారులు

- రూ.370 కోట్లతో విద్యుత్ ప్లాంట్
- ఎమ్మెల్యే, జనం నుంచి వ్యతిరేకత
- మంత్రి నారాయణతోను చర్చ
- టెండర్లలో మినహాయింపు
- బలబద్రపురంలో ప్రాజెక్టు రద్దు
- తాజాగా రామేశంమెట్ట పరిశీలన
- నేడు మంత్రి నారాయణ రాక
- ఖరారుకానున్న తుది ప్రాంతం
- ఊపిరిపీల్చుకున్న ప్రజానీకం

ఎంపిక చేశారు. 12 ఎకరాల్లో విద్యుత్‌ప్లాంట్, 20 ఎకరాల్లో తెచ్చిన చెత్తంతా పోగుచేసి విద్యుత్ ఉత్పత్తికి అనువుగా మార్చడానికి ప్రాజెక్టును సిద్ధం చేశారు.మంత్రి నారాయణ సైతం స్థలాన్ని పరిశీలించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి చెత్తను తెచ్చి బలబద్రపురంలో స్టాక్ చేయడం కోసం అనువుగా ఉందని గుర్తించారు. ఇక్కడ చెత్త నుంచి తయారయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించుకునేందుకు వీలుగా విద్యుత్ లైన్ ఉండడంతో ప్రాజెక్టు ఇక్కడే అని ఖాయం చేసేశారు. దీనిపై స్థానిక ప్రజల నుంచి, అటు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. చెత్తంతా తెచ్చి ఇక్కడ పోగేస్తే జనం ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తింటుందని..నిత్యం ఊరుచుట్టూ వందల్లో చెత్త లారీలు తిరిగితే జనం నానా ఇబ్బందులు పడతారని మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే గ్రాసిం పరిశ్రమ కాలుష్యంతో నరకయాతన పడుతున్న జనానికి ఇది మరో తీవ్ర ముప్పవుతుందని వివరించారు. మరో పక్క చెత్త నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్ తమ ప్రాంతంలో వద్దంటూ బిక్కవోలు, బలబద్రపురం పంచాయతీలు ఏకగ్రీవ తీర్మానం చేశాయి. దీంతో ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

రామేశంమెట్ట వైపు చూపు

ఇటీవల ప్రభుత్వం ఈ తరహా ప్రాజెక్టుకు టెండర్లు పిలిచింది. ఇందులో బలబద్రపురం ప్రాజెక్టును ప్రజావ్యతిరేకత నేపథ్యంలో తప్పించారు. ప్రత్యామ్నాయంగా పెద్దాపురం రామేశం మెట్ట వైపు మొగ్గుచూపుతున్నారు. ఇది జనావాసాలకు దూరంగా ఉండడం, ఇక్కడ వందలాది ఎకరాల్లో కొండలను తవ్వి గోతులుగా మార్చిన నేపథ్యంలో ప్రాజెక్టు ఏర్పాటు చేసినా ఇబ్బంది ఉండదని అధికారులు భావిస్తున్నారు.ఎమ్మెల్యే రాజప్ప సైతం సుముఖంగా ఉన్నారు.దీంతో ఇక్కడే దాదాపుగా ప్రాజెక్టు ఖాయం అయ్యే అవకాశం ఉంది.ఈ ప్రాజెక్టును కాకినాడ- రాజమహేంద్ర వరం క్లస్టర్ కింద ప్రతిపాదించారు. నేడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారా యణ పెద్దాపురం నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమం కోసం వస్తున్నారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రా జెక్టుకు ఇక్కడ భూములు పరిశీలించనున్నారు.ఆ తర్వాత కలెక్టర్‌తో చర్చించి ఖరారు చేయనున్నారు.

పీజీఆర్ఎస్‌కు 265 వినతులు

అర్జీదారులకు పరిష్కార మార్గాలు చూపాలి : డీఆర్వో



కలెక్టరేట్‌లో అర్జీలు స్వీకరిస్తున్న రాజకుమారి

అమలాపురం టౌన్, జూలై14(ఆంధ్రజ్యోతి): అర్జీదారులకు భరోసా కల్పించే విధంగా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి బీఎల్ఎన్ రాజకుమారి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం డీఆర్వో ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.కృష్ణమూర్తి, డీఎల్డీవో వేణుగోపాలరావులతో కలిసి డీఆర్వో 265 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్ల పోస్టులకు సంబంధించిన వినతులు పీజీఆర్ఎస్‌లో స్వీకరించడం ఉండదని, వాటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వారి నైపుణ్య అర్హతలను పరిశీలించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో డీఎంహెచ్‌వో కార్యాలయంలో అందించాలని సూచించారు. ప్రధానంగా భూసంబంధిత సమస్యలు, తల్లికి వందనం అందకపోవడం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు అందాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. అమలాపురం పట్టణానికి చెందిన ఉయ్యూరి నాగశిరోమణి తన ఇద్దరు బిడ్డలకు తల్లికి వందనం వర్తించలేదని ఆవేదన వ్యక్తంచేస్తూ అర్జీ అందించారు. విద్యుత్ బిల్లు ఎక్కువగా వచ్చిందని, 5 విద్యుత్ మీటర్లకు మీ ఆధార్‌కార్డు లింకైనందున తల్లికి వందన విడుదల కాలేదని చెబుతున్నారని, విద్యుత్‌శాఖ కార్యాలయంలో సమస్యను పరిష్కరించుకున్నా పెండింగ్‌లోనే ఉందని ఆమె ఆవేదన చెందారు.



అర్జీదారుని సమస్య వింటున్న జిల్లా ఎస్పీ

ఎస్పీ కార్యాలయంలో 35 అర్జీలు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 35 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.



స్పృహ కోల్పోయిన మంగను 108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

అర్జీ ఇచ్చేందుకు వచ్చి.. సొమ్మసిల్లి పడిపోయి..

అమలాపురంటౌన్, జూలై14(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామం దేవదాయశాఖకు చెందిన భూమిని ఎన్నో ఏళ్లుగా కౌలుకు చేస్తున్నాం.. ఇటీవల లక్ష్మీనారాయణస్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని ఆలయ ఈవో తమ వద్ద నుంచి లాగేసుకుని మరొకరికి అప్పగించారు. ఆ భూమిపై ఆధారపడి జీవిస్తున్నామని తమ జీవన భృతికి అవరోధం లేకుండా చూడాలని భర్త సుబ్రహ్మణ్యంతో కలిసి చెల్లె మంగ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి వచ్చింది. అర్జీ అందించిన అనంతరం రశీదు కోసం వేచి చూస్తున్నారు. ఎండ ప్రభావంతోపాటు ఒక్కసారిగా బీపీ డౌన్ అయిపోవడంతో అర్జీదారు మంగ అక్కడే కుప్పకూలిపోయింది. వెంటనే కలెక్టరేట్ సిబ్బంది 108 అంబులెన్సుకు సమాచారమిచ్చారు. హుటాహుటీన మంగను అంబులెన్సులో అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య సిబ్బంది తెలిపారు.



బూరుగులంకలో పడవను దాటుతున్న లంకగ్రామస్తులు

తగ్గుతున్న గోదావరి వరద

ఊపిరిపీల్చుకున్న లంక గ్రామాల ప్రజానీకం

పి.గన్నవరం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గోదావరి ఎగువ ప్రాంతాల్లో వర్షాలు శాంతించడంతో దిగువన వరద ఉధృతి తగ్గింది. దీంతో ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 3,58,900 క్యూసెక్కుల వరదనీటిని సముద్రంలోకి వదులుతున్నారు. గోదావరి ఉధృతి పెరగడంతో లంకగ్రామాల ప్రజలతోపాటు కూరగాయలు పండించే రైతులు ఆందోళన చెందారు. వరద తగ్గుముఖం పట్టడంతో లంకల్లో వంగ, బీర, ఆనబ, మునగ, తమలపాకు, వంగ, పచ్చిమిర్చి, అరటి, బొప్పాయి పంటలు పండించే రైతాంగం ఊపిరి పీల్చుకున్నారు. అలాగే చాకలిపాలెం వద్ద కనకాయలంక కాజ్‌వే వరద ప్రవాహం నుంచి బయటపడింది. దాంతో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అదేవిధంగా దొడ్డిపట్ల రేవులోనూ, గంటిపెదపూడి శివారు బూరుగులంక, పెదపూడిలంక తదితర గ్రామాల ప్రజలు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు.



బూరుగులంక నదీపాయను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని సిద్ధంగా ఉంచాం

నదీపాయల వద్ద అందుబాటులో అధికారులు : జిల్లా కలెక్టర్

పి.గన్నవరం, జూలై14(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని వరద ఉధృతి దృష్ట్యా జిల్లా ముఖ్య కేంద్రంలో ఎస్డీఆర్ఎఫ్ బృందం ఏర్పాటు చేసే విధంగా సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. కాకినాడ నుంచి మన ప్రాంతం రావాలంటే సుమారు మూడు గంటలు సమయం పడుతుందని, అందువల్ల 22 మందితో కూడిన ఎస్డీఆర్ఎఫ్ బృందం జిల్లా కేంద్రం అమలాపురంలోనే సిద్ధంగా ఉంచామన్నారు. నదీపాయల వద్ద ప్రమాదాలు జరిగితే అరగంటలోపే మనకు అందుబాటులోకి వస్తారని వివరించారు. జిల్లాను వరద తాకిన వెంటనే పి.గన్నవరం మండలంలోని గంటిపెదపూడి, ఉడిమూడి లంక గ్రామాల తాత్కాలిక రహదారి ధ్వంసమవుతోందన్నారు. ఈ నాలుగు లంకగ్రామాల్లో సుమారు 2000 జనాభా ఉంటారని, ప్రతి రోజు 200 నుంచి 300 మంది వరకు నదీపాయపై రాకపోకలు సాగిస్తారని చెప్పారు. వీరికి రెండు నుంచి మూడు బోట్లు సిద్ధం చేసి పూర్తిస్థాయిలో లైఫ్‌జాకెట్లు అందించామన్నారు. తాగునీరుకు, నిత్యావసర వస్తువులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. నదీపాయను దాటే సమయంలో ప్రతి వ్యక్తి లైఫ్‌జాకెట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నదీపాయల వద్ద రెవెన్యూ, పోలీసు, ఫైర్, పంచాయితీ అధికారులు, సిబ్బందిని ఇంచార్జ్‌లుగా నియమించామన్నారు. ఈసారి ధవళేశ్వరం నుంచి 6 లక్షల క్యూసెక్కులు వరకు దిగువకు వదిలారని, పది లక్షలు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారని చెప్పారు. ఆ దిశగా సహాయక చర్యలను చేపట్టేందుకు అధికారులను నియమించడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో పి.శ్రీకర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ టి.సాయినాథజయచంద్రగాంధీ, తహశీల్దార్ పి.శ్రీవల్లవి, గ్రౌండ్‌వాటర్ ఏడీ డి.ప్రత్యూష, ఎస్ఐ బి.శివకృష్ణ, ఇంచార్జ్ ఎంపీడీవో జి.ఉమామహేశ్వరరావు ఉన్నారు.





కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర... పల్లంలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింట ప్రచారం

మరో 20 ఏళ్ల వరకు కూటమిదే ప్రభుత్వం : మంత్రి కొల్లు

కాట్రేనికోన, జూలై 14(ఆంధ్రజ్యోతి): మరో ఇరవై సంవత్సరాల వరకు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం కాట్రేనికోనలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ సైకోల దురాగతాలను చూస్తూ ఊరుకునే స్థితిలో తెలుగుదేశం పార్టీ లేదన్నారు. మహిళల పట్ల జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా చంద్రబాబు పీ-4 విధానాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నట్టు కితాబునిచ్చారు. తొలి అడుగు కార్యక్రమం పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో ముమ్మిడివరం నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. లంకగ్రామాలకు వరదల సమయంలో నదీ కోతకు గురికాకుండా రూ.250 కోట్లతో గ్రోయిన్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. తీరప్రాంతాల గ్రామాల వంతెనలను రెండు లైన్ల వంతెనలుగా నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం పల్లంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంత్రి రవీంద్ర, ఎంపీ హరీష్‌మాధుర్ ఇతర నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పనితీరును తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, పీఎస్ఎన్ రాజు, మోకా ఆనంద్‌సాగర్, చెల్లి అశోక్, గుత్తుల సాయి, తాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



రాజోలు ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎంపికైన కడలి శ్రీదుర్గ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాజోలు ఎంపీపీ కూటమి అభ్యర్థిగా కడలి శ్రీదుర్గ

మలికిపురం,జూలై14(ఆంధ్రజ్యోతి): రాజోలు ఎంపీపీ అభ్యర్థిగా కూటమి తరఫున కడలి శ్రీదుర్గను ఏకగ్రీవంగా ఎంపికచేస్తూ లక్కవరం ఎంజీ గార్డెన్స్‌లో జరిగిన సమావేశం తీర్మానించింది. తెలుగుదేశం ఎంపీపీ కేతా శ్రీనివాస్ మృతి చెందడంతో ఖాళీ ఏర్పడింది. ఎన్నికల కమిషన్ ఈనెల 16 ఎంపీపీ అభ్యర్థి ఎంపికకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో లక్కవరంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్సీ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజోలు పరిశీలకుడు చిటికెన రామ్మోహనరావు ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల నుంచి భారీగా సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రాజోలు ఎంపీపీ పదవి తెలుగుదేశం పార్టీ చేతిలో ఉండగా, కేతా మృతి చెందడంతో టీడీపీ వారికే ఇవ్వడానికి, అదీ శెట్టిబలిజలకే ఈ అవకాశం కల్పించాలని నిర్ణయించామని, కూటమి తరఫున తామంతా సహకరిస్తామని సూచించారు. దీంతో పొలిట్‌బ్యూరో సభ్యుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టీడీపీ నుంచి పొన్నమండ-2 ఎంపీటీసీగా పనిచేస్తున్న కడలి శ్రీదుర్గకు ఏకగ్రీవంగా మద్దతు పలికినట్టు చెప్పారు. జనసేన విప్‌గా యింటిపల్లి ఆనందరాజు, తెలుగుదేశం విప్‌గా పోలమూరి శ్యామ్‌బాబులను నియమించామని, ఈ నెల 16న జరిగే ఎన్నికల్లో శ్రీదుర్గను ఎంపీపీగా నెగ్గించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

సేంద్రియ సాగు వైపు రైతులను ప్రోత్సహించాలి

కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, జూలై14(ఆంధ్రజ్యోతి): సేంద్రియ వ్యవసాయాన్ని రైతులు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయంతో ఒనగూరే ప్రయోజనాలను, రైతులకు కలిగే లాభాలను వివరించాలని సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎరువుల లభ్యత, సేంద్రియ వ్యవసాయ విధానాల ఆచరణ, ఖరీఫ్ సాగు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను మానవ సమాజానికి అందించడం ద్వారా జీవన ప్రమాణాలను ఎంతో మెరుగుపరచవచ్చన్నారు. హానికరమైన రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. తద్వారా సేంద్రియ సాగుతో భూసారం మెరుగుపడుతూ భూములు చౌడు బారకుండా ఉంటాయని వివరించారు. డ్రోన్ సాంకేతిక ఆధారిత వ్యవసాయ విధానాలపై వివరించారు. జేసీ టి.నిషాంతి, జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు, మార్కెటింగ్ అధికారిణి కె.విశాలాక్షి, మార్క్‌ఫెడ్, సహకారశాఖ అధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనపై సోలార్ రూఫ్‌టాప్ ఏజెన్సీలతో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సమీక్ష నిర్వహించారు.



రైల్ వన్... ఆల్ ఇన్ వన్

ఇప్పటివరకు రైలులో ప్రయాణించేందుకు రిజర్వేషన్ టిక్కెట్లు తీసుకోవాలంటే ఒక యాప్, అన్ రిజర్వ్‌డ్, ఫ్లాట్‌ఫామ్ టిక్కెట్ల కోసం మరో యాప్, రైలు ప్రయాణిస్తున్న తీరు తెలుసుకునేందుకు ప్రత్యేకమైన ప్రైవేటు యాప్‌లు, ఇవి గాక రైలులో ప్రయాణిస్తూ ఫుడ్ ఆర్డర్ పెట్టడానికి మరో యాప్...

ఇలా ఒక్కో అవసరానికి ఒకో యాప్ వినియోగిస్తూ ప్రయాణికులు కొంచెం గందరగోళానికి గురయ్యేవారు. ఇప్పుడు ఇలాంటి వాటికి చెక్ పెడుతూ రైల్వే శాఖ రైల్‌వన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో ఒకే క్లిక్‌తో అన్ని రకాల సేవలు పొందే అవకాశం ఏర్పడింది.



- అన్ని రైల్వే సేవలు ఒకేచోట
- అందుబాటులోకి యాప్
- ఒకే క్లిక్‌తో సులువుగా సేవలు పొందే వీలు
- సింపుల్‌గా రిజిస్ట్రేషన్ ప్రక్రియ
- టిక్కెట్లు బుకింగ్, రైలు ట్రాకింగ్, ఫుడ్ ఆర్డర్లు ఇక సులువు

(పిఠాపురం-ఆంధ్రజ్యోతి)

రైలులో ప్రయాణించే వారు టిక్కెట్ల బుకింగ్‌తో పాటు వివిధ సేవలు పొందేందుకు వేర్వేరు యాప్‌లు వినియోగిస్తూ పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు రైల్వే శాఖ తీసుకువచ్చిన రైల్‌వన్ యాప్ జూలై 1 నుంచి అందుబాటులోకి వచ్చింది. నాలుగైదు యాప్‌లు వినియోగించే జంఝాటానికి చెక్ పెడుతూ తీసుకువచ్చిన ఈ సూపర్‌యాప్ ప్రయాణికుల ప్రశంసలు అందుకుంటోంది. కేవలం 14 రోజుల వ్యవధిలోనే గూగుల్ యాప్ స్టోర్ నుంచి 10లక్షల మందికి పైగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. యాప్ డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్, టికెట్ బుకింగ్ సులువుగా ఉండడంతో ఇతర రైల్వే యాప్‌లు వినియోగించేవారు ఇప్పుడు రైల్ వన్ యాప్‌పై మొగ్గుచూపుతున్నారు.

రిజిస్ట్రేషన్ ఇలా...


రైల్‌వన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి మన ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఓపెన్ చేయగానే కొత్త యూజర్ల కోసం రిజిస్ట్రేషన్ పేజీ ఓపెన్ అవుతుంది. అందులో మన పేరు, వయసు, పుట్టిన తేదీ, ఇతర వివరాలు నమోదు చేసి ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. మనం ఇచ్చిన వివరాలు ఆధార్‌తో సరిపోవాలి. చిన్న వ్యత్యాసమున్నా యాప్ అంగీకరించదు. అనంతరం మొబైల్ నెంబరు ఇచ్చి ఆధార్‌తో అథంటికేషన్ చేసుకోవాలి. యూజర్ నేమ్, పాస్‌వర్డ్, పిన్ సెలక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతిసారీ యాప్ ఓపెన్ చేసినప్పుడు పాస్‌వర్డ్, పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. బయోమెట్రిక్ ఆప్షన్ ఎనేబుల్ చేస్తే ఫింగర్ ప్రింట్ మొబైల్‌లో స్కాన్ చేస్తే యాప్ ఓపెన్ అవుతుంది.

టికెట్ల బుకింగ్ ఇక్కడే...


ఐఆర్‌సీటీసీ యాప్‌లో కేవలం రిజర్వేషన్ టికెట్లు మాత్రమే బుకింగ్ చేసుకునే అవకాశం ఉండేది. అన్ రిజర్వ్‌డ్, ఫ్లాట్‌ఫామ్ టికెట్లు మరో యాప్‌లో బుక్ చేసుకోవాల్సి వచ్చేది. యూటీఎస్ యాప్‌లో ఫ్లాట్‌ఫామ్ టికెట్ తీసుకోవాలంటే మనం రైల్వే స్టేషన్‌కు నిర్ణీత దూరంలో ఉంటేనే సాధ్యమయ్యేది. రైల్వేవన్ యాప్‌తో ఈ ఇబ్బందులేవీ ఉండవు. రిజర్వేషన్, అన్ రిజర్వ్‌డ్, ఫ్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకునేందుకు వేర్వేరు విండోలు ఇచ్చారు. వాటిపై క్లిక్ చేసి మనకు కావాల్సిన స్టేషన్ల వివరాలు నమోదు చేసి టికెట్లు తీసుకోవచ్చు. ఐఆర్‌సీటీసీ యాప్‌లో రైళ్ల సెర్చింగ్, టికెట్లు బుకింగ్‌కు ఒకే విండో ఉండేది. ఇందులో మాత్రం వేర్వేరు విండోలు ఉండడంతో ప్రయాణికులకు సులువుగా ఉంటుంది. రిజర్వ్‌డ్ విండో క్లిక్ చేసి అన్ని క్లాసుల రిజర్వేషన్ టికెట్లు బుక్ చేసుకోవచ్చు. కుటుంబసభ్యుల వివరాలతో పాటు తరచూ మనతో ప్రయాణించే వారి వివరాలను ఇందులో నమోదు చేసుకుని సేవ్ చేసుకోవచ్చు. దీని వలన టికెట్లు తీసుకునే సమయంలో సులువుగా ఉంటుంది. అన్ రిజర్వ్‌డ్ విండోలోకి వెళ్లి సాధారణ టికెట్లతో పాటు సీజనల్ పాస్‌లు కొనుగోలు చేసే వెసులుబాటు ఉంది.

అన్నీ ఇక్కడే...

రైళ్లలో ప్రయాణించే వారు ఆహార పదార్థాలు ఆర్డర్ చేయాలంటే ఇతర యాప్‌లపై ఆధారపడాల్సి వచ్చేది. రైల్‌వన్ యాప్‌లో ఆర్డర్ ఫుడ్ విండో క్లిక్ చేసి మనక నచ్చిన ఫుడ్ ఆర్డర్ చేస్తే మనం ఎంచుకున్న స్టేషన్‌లో మన సీటు వద్దకే వచ్చి అందజేస్తారు. రైళ్ల లైవ్ ట్రాకింగ్ కోసం ఇప్పటిదాకా థర్డ్‌పార్టీ యాప్‌లపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ యాప్‌లో ట్రాక్ యువర్ ట్రైన్ విండో క్లిక్ చేసి రైలు ఎక్కడ ఉంది,. ఆయా స్టేషన్లకు వచ్చే సమయాలు తదితర వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. ఇందులో కోచ్ పొజిషన్ తెలుసుకోవచ్చు. పీఎన్‌ఆర్ స్టేటస్, టికెట్లు రద్దు చేసుకుంటే రిఫండ్ స్టేటస్ తెలుసుకోవచ్చు.



ఇబ్బంది ఎదురైతే...



రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఎటువంటి ఇబ్బంది, సమస్య ఎదురైనా తక్షణం రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ యాప్‌లో అవకాశం కల్పించారు. రైల్ మదద్ విండోపై క్లిక్ చేసి మన రైలు నెంబరు, వివరాలు, ఏ స్టేషన్‌లో హెల్ప్ కావాలి, సమస్య, ఇబ్బంది వివరాలు, వీడియో లేదా ఆడియో లేదా ఫొటో జత చేసి అప్‌లోడ్ చేస్తే రైల్వే అధికారులు తక్షణం స్పందిస్తారు. మీరు క్లిక్ చేయగానే ఆ వివరాలన్నీ రైల్వే ఉన్నతాధికారులకు, అక్కడి నుంచి సంబంధిత విభాగ అధికారులకు వెళ్తాయి. మన ప్రయాణం సాగిన తీరుపై ఇదే యాప్‌లో ట్రావెల్ ఫీడ్‌బాక్ విండోపై క్లిక్ చేసి నమోదు చేయవచ్చు. అదే విధంగా రేటింగ్ ఇచ్చే ఆప్షన్ ఉంది. ఇందులో ఆర్ వేలెట్‌లో డబ్బులు యాడ్ చేసుకుని, అందులో సొమ్ముతో టికెట్లు బుక్ చేసుకోవచ్చు.



రైల్‌వన్ యాప్ గురించి రైల్వే శాఖ విస్తృత ప్రచారం సాగిస్తోంది. అయితే ఐఆర్‌సీటీసీ యాప్‌లో రిజర్వేషన్ల టికెట్ బుకింగ్ రైల్‌వన్ యాప్ కంటే ఒకింత సులువుగా ఉందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. గత 14 రోజుల్లో ఈ యాప్‌ను పదిసార్లు అప్‌డేట్ చేయడం ద్వారా యాప్ వినియోగంలో యూజర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా రైల్వే శాఖ పరిష్కరిస్తోంది. ఈ నెలాఖరుకు అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని రైల్వే అధికారులు చెప్తున్నారు.

'మెప్మా' డిజిటలైజేషన్



- అంతా ఆన్‌లైన్‌లోనే కార్యకలాపాలు
- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సిబ్బందికి 1,004 ట్యాబ్‌లు అందజేత

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో డిజిటలైజేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రుణాల చెల్లింపు, రికవరీ వంటి సంస్థాగత నిర్వాహణ కార్యక్రమాలన్నీ ఇకపై ఆన్‌లైన్‌లోనే జరగనున్నాయి. అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం సరికొత్త యాప్ తీసుకువచ్చింది. డ్వాక్రా మహిళలు రుణాలను నేరుగా చెల్లించవచ్చు. గతంలో నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు జరపవచ్చు. పారదర్శకతను పెంచవచ్చు. తద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయచ్చు. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెప్మా సిబ్బందికి ఇప్పటికే 1,004 ట్యాబ్‌లను అందజేశారు. కాకినాడ జిల్లాలో 433, తూర్పు గోదావరి జిల్లాలో 320, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 133 ట్యాబ్‌లను టెక్నికల్ ఎక్స్‌పర్టులు, సిటీ మెషిన్ మేనేజర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్‌పర్సన్లు, టీఎల్‌ఎఫ్‌లకు పంపిణీ చేయగా మిగిలిన 118 ట్యాబ్‌లను సిబ్బందికి అందజేశారు. ఇకపై వీరంతా మెప్మాలో జరిగే లావాదేవీలు, కార్యక్రమాలన్నీ ట్యాబ్‌ల ద్వారానే నిర్వహించనున్నారు.


ట్యాబ్‌లో డ్వాక్రా మహిళ వివరాలు నమోదు చేస్తున్న రిసోర్స్‌పర్సన్ దేవి

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 14 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల నిర్వహణ, లావాదేవీలన్నీ గతంలో పుస్తకాల్లో నమోదు చేసేవారు. ఇందుకోసం గంటల సమయం కేటాయించాల్సి వచ్చేది. సంఘాల్లో అవకతవకలు జరిగినప్పుడు, తప్పిదాలు చోటుచేసుకున్నప్పుడు ఆ రికార్డులను పరిశీలిస్తే గానీ ఎక్కడ, ఎవరు తప్పుడు చేప్పు చేశారనేది తెలిసేది కాదు. ఇక నుంచి ఆ పరిస్థితి ఉండకుండా అంతా డిజిటలైజేషన్ చేశారు. ప్రభుత్వం మెప్మా సిబ్బందికి అందజేసిన ట్యాబ్‌ల్లో నాలుగు రకాల యాప్‌లు ఉన్నాయి. స్వయం సహాయక సంఘాల నిర్మాణం, కార్యక్రమాలు, రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి యాప్‌లు ఉన్నాయి. ఎస్‌హెచ్‌జీల నిర్వహణ, మెప్మా సేవలన్నీ ఆన్‌లైన్‌లో మహిళా యాప్ ద్వారానే నిర్వహిస్తారు. మహిళా సంఘాల సంస్థాగత నిర్మాణం, రుణాల చెల్లింపు, రికవరీ ఆన్‌లైన్‌లోనే నమోదు చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎస్‌హెచ్‌జీలకు అమలు చేస్తున్న పథకాలను సైతం ట్యాబ్‌ల్లోనే నిక్షిప్తం చేస్తారు. సమావేశాల నిర్వహణ, ఫొటోలు, సభ్యుల హాజరు, ఇతర అంశాలన్నీ ట్యాబ్‌లోనే అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటిని ఆర్‌పీ నుంచి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వరకు పరిశీలించనున్నారు. దీనివల్ల అవకతవకలు జరిగేందుకు అవకాశాలు తక్కువగా ఉంటాయి.

అవగాహన పెంచుకోవాలి

మెప్మా కార్యకలాపాల్లో ఇక నుంచి పెన్ను, పేపరు అవసరం తగ్గనుంది. అన్నీ ఆన్‌లైన్‌లోనే జరగనున్నాయి. సమాచారం అంతా ట్యాబ్‌ల్లో నిక్షిప్తం చేయాల్సి ఉంటుంది. ట్యాబ్‌ల వినియోగంపై సీవోలు, ఆర్పీలు, టీఎంసీలు అవగాహన పెంచుకోవాలి.

ప్రియంవద, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్
ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా



ఎఫ్‌డీపీతో క్వాంటం టెక్నాలజీపై అధునాతన దృక్పథం

నన్నయ వీసీ ప్రసన్నశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, జూలై 14(ఆంధ్రజ్యోతి): అధ్యాపక సభ్యులకు క్వాంటం అల్గారిథం, క్వాంటం కంప్యూటింగ్ ఫ్లాట్‌ఫామ్, వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలపై ప్రాథమిక, అధునాతన దృక్పథాన్ని క్వాంటం టెక్నాలజీస్ ఎఫ్‌డీపీ అందిస్తుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏఐసీటీఈ-ఏటీఏఎల్ సౌజన్యంతో ఎఫ్‌డీపీని సోమవారం ప్రారంభించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఐఐటీలు, ఎన్ఐటీల నుంచి రిసోర్స్‌పర్సన్‌లు ఒకచోట చేరి వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీని మరింత అన్వేషించడమే లక్ష్యంగా ఎఫ్‌డీపీ సాగాలన్నారు. సమకాలీన విద్య, పారిశ్రామిక రంగాల్లో దాని ఔచిత్యాన్ని తెలిపారు. ఉన్నత విద్య పాఠ్యాంశాలలో క్వాంటం కంప్యూటింగ్‌ను ఏకీకృతం చేయడాన్ని ప్రోత్సహిస్తున్న ఏపీఎస్‌హెచ్‌ఈ, ఏఐసీటీఈ లక్ష్యాలతో ఎఫ్‌డీపీ నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రాన్ని భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాలకు కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ఇటీవల ప్రారంభించిన క్వాంటం వ్యాలీ ఒక అడుగు అని ప్రసన్నశ్రీ అన్నారు. ఎఫ్‌డీపీ కన్వీనర్ వి.పెర్సిస్ మాట్లాడుతూ ఆరురోజులు పాటు ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుంచి 50 మంది ఫ్యాకల్టీ సభ్యులు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు, ఎఫ్‌డీపీ కోకన్వీనర్ జి.కీర్తిమరీట, సీఎస్‌ఈ విభాగాధిపతి బి.కెజియారాణి తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు సత్వరం పూర్తి చేయాలి

గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ సునీల్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 14(ఆంధ్రజ్యోతి): సాగునీటి కాలువలు, డ్రైనేజీల్లో తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనులు సత్వరం పూర్తి చేయాలని గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ కోరారు. సోమవారం స్థానిక నీటిపారుదల శాఖ కార్యాలయంలో గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిపారుదల సక్రమంగా జరిగేందుకు చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందించేందుకు కాలువలు, డ్రైనేజీల్లో తూడు, గుర్రపు డెక్క తొలగించాలన్నారు. నీటితీరువా వసూళ్లకు రెవెన్యూ సిబ్బందికి సహకరించాలన్నారు. నీటితీరువా వసూళ్లు జరిగితే సాగునీటి అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు సమకూరుతాయన్నారు. గ్రామస్థాయి నుంచి నీటితీరువా వసూళ్లపై దృష్టి సారించాలని సునీల్‌కుమార్ అన్నారు. ఈస్టన్ డెల్టా సూపరింటెండెంట్ ఇంజనీర్ గోపినాథ్ మాట్లాడుతూ సమర్థవంతమైన నీటి నిర్వహణ, నీటి ఆడిటింగ్ జరపాలని కోరారు. కాలువలపై ఆక్రమణలను గుర్తించాలని, రెవెన్యూ సమన్వయం చేసుకుని తొలగింపుకు ప్రయత్నాలు చేయాలని కోరారు. గోదావరి ఈస్టన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీవీ రామకృష్ణ మాట్లాడుతూ గోదావరి డెల్టా ప్రాజెక్టు పరిధిలో రూ.6.10 కోట్లతో 159 పనులకు కమాండ్ యాక్షన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి యాక్షన్ ప్లాన్‌కు అనుమతి లభించిందని తెలిపారు. వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, డ్రైనేజీ డివిజన్ ఈఈ ఎంవీవీ కిషోర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు పలు ప్రతిపాదనలు చేశారు. ప్రాజెక్టు కమిటీ పరిధిలో 15 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు, వివిధ డివిజన్ల డీఈఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు డీసీసీబీ చైర్మన్ తుమ్మల


లక్నోలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు

పెద్దాపురం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డ్), బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్ (బీఐఆర్‌డీ) ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన జాతీయ స్థాయి సదస్సుకు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) హాజరయ్యారు. 'గ్రామీణ సహకార బ్యాంకుల్లో ఉత్తమ పద్ధతులు' అంశంపై రెండు రోజుల పాటు ఈ సదస్సు నిర్వహించారు. గ్రామీణ సహకార బ్యాంకుల్లో సామర్థ్య నిర్మాణం, సాంకేతిక అభివృద్ధి, వ్యాపార వైవిధ్యీకరణ, మానవ వనరుల నిర్వహణ తదితర విషయాలపై చర్చించారు. గ్రామీణ సహకార బ్యాంకులను మరింత బలోపేతం చేసే అంశంపై ముఖ్యంగా చర్చించినట్టు రామస్వామి తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బస్సు

బస్సు ధ్వంసం.. తప్పిన ప్రాణాపాయం



గోకవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి సమీపంలో ఆదివారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. గోకవరం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు కాకినాడ నుంచి గోకవరం బయలు దేరింది. కొత్తపల్లి సమీపానికి చేరుకునేసరికి ఎదురుగా ఆగి ఉన్న సిమ్మెంట్ లోడు లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ఎడమవైపు భాగం దెబ్బతింది. ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడం, కండక్టర్ కూడా బస్సు వెనుక సీట్లో కూర్చోవడంతో ప్రాణాపాయం తప్పింది. అర్ధరాత్రి సుమారు 12 కావడం, ఆ సమయంలో డ్రైవర్ రెప్పపాటుకు గురవ్వడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు.

తిరుమల విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందన


విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి లోకేశ్

రాజమహేంద్రవరం రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): నీట్-2025లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 19వ ర్యాంకు, స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన రాజమహేంద్రవరంలోని తిరుమల విద్యార్థి డి.కార్తీకరామ్‌కిరీటిని రాష్ట్ర విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ అభినందించారు. అలాగే జేఈఈ అడ్వాన్స్‌డ్-2025లో ఈడబ్ల్యుఎస్ కేటగిరిలో ఆలిండియా 8వ ర్యాంకు సాధించిన కె.యశ్వంత్‌సాత్విక్, ఎస్సీ కేటగిరిలో ఆలిండియా 2వ ర్యాంకు సాధించిన కె.ప్రణీత్‌లను మంత్రి లోకేశ్ పుష్పగుచ్ఛంతో సత్కరించారు. విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావును అభినందించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, విద్యార్థుల తల్లిదండ్రులతో లోకేశ్‌ను కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకే నేటి తరం విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, లైఫ్ అంటేనే చాలెంజ్ అని దానిని ధైర్యంగా స్వీకరించాలని అధైర్య పడకూడదని చెప్పారు.


మైన్స్ విజిలెన్స్ స్క్వాడ్ ఏడీ రవికాంత్ కన్నుమూత



ఏలూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): జిల్లా గనులశాఖ రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ (తూర్పు, పశ్చిమ, కృష్ణా) అసిస్టెంట్ డైరెక్టర్ రవికాంత్ (56) ఏలూరులో గుండెపోటుతో కన్నుమూశారు. ఈయన స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం. ఇతనికి భార్య, ఓ కుమారుడు ఉన్నారు. నర్సీపట్నంలో పనిచేస్తూ గతేడాది బదిలీల్లో ఏలూరు జిల్లాకు వచ్చారు. సోమవారం సాయంత్రం తన మోటారుసైకిల్‌పై వస్తూ శనివారపుపేట లోబ్రిడ్జిలో పడిపోయినట్టు చెబుతున్నారు. చాలా సేపటి తర్వాత అతన్ని చూసి ఏలూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారు. ఈయన లివర్ సంబంధిత సమస్యతో సతమతమవుతూ నెల రోజులుగా సెలవులో ఉన్నట్టు చెబుతున్నారు. రవికాంత్ మృతదేహాన్ని స్వగ్రామం రాజమహేంద్రవరం బంధువులు రాత్రి తరలించారు.

గోదావరి వరద ఉధృతి తగ్గుముఖం

కాటన్ బ్యారేజీ నుంచి 3.58 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల


రాజమహేంద్రవరం వద్ద వరద నీటి ప్రవాహం

ధవళేశ్వరం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. దీంతో కాటన్ బ్యారేజ్ గేట్లను కిందకు దించి నీటి విడుదలను నియంత్రిస్తున్నారు. సోమవారం సాయంత్రం ధవళేశ్వరం ఆర్మ్‌లోని మొత్తం గేట్లను ఒక మీటరు మేర, ర్యాలీ, మద్దూరు, విజ్జేశ్వర ఆర్మ్‌లలో మొత్తం గేట్లను 0.60మీటర్ల మేర పైకి ఎత్తి 3,58,900 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీంతో నీటి మట్టం 10.50 అడుగులుగా నమోదయింది. ఎగువున భద్రాచలం వద్ద క్రమంగా తగ్గుతున్న నీటి మట్టం 23 అడుగులకు చేరుకుంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతు డిమాండ్ మేరకు వ్యవసాయ అవసరాల కోసం డెల్టా కాలువలకు నీటి విడుదలను పెంచారు. తూర్పు డెల్టాకు 5వేల క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 2600క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 6800 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు.

ఫేక్ ష్యూరిటీ పెట్టిన కేసులో ఇద్దరికి రెండున్నరేళ్ల జైలు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 14(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు పోలీసు స్టేషన్ కేసులో ప్రోపర్టీగా ఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను రిలీజ్ చేయించుకునేందుకు ఇద్దరు వ్యక్తులు ఫేక్ ష్యూరిటీ పెట్టినట్టు విచారణలో వెల్లడికావడంతో వారికి రాజమహేంద్రవరం 3వ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సిరయ్య రెండున్నరేళ్ల జైలు శిక్ష విధించారు. త్రీటౌన్ పోలీసులు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. 2018 అక్టోబరు 3న బొమ్మూరు కేసులో ప్రోపర్టీగా ఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను విడిపించేందుకు రాజమహేంద్రవరం కంబాలపేటకు చెందిన బట్టు కుమార్, విశాఖపట్నంలోని శ్రీనగర్‌కు చెందిన నాగవల్లి రామకృష్ణ రాజమండ్రి 7వ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో సబ్‌మిట్ చేసిన ష్యూరిటీలలో అధికారి సంతకం ఫోర్జరీ చేసినట్టు అనుమానం రావడంతో అప్పట్లో దీనిపై విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.దీంతో త్రీటౌన్ పోలీసులు విచారణ జరిపి వారు ఇచ్చిన ష్యూరిటీ ఫేక్ అని నిర్ధారించారు. దీంతో సోమవారం న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. నిందితులకు రెండున్నరేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమాన విధించారు. నిందితులకు శిక్ష పడడంలో ఏపీపీ సీహెచ్ రాజశేఖర్, త్రీటౌన్ సీఐ అప్పారావు, కోర్టు కానిస్టేబుల్ పి.కొండబాబులు కృషి చేశారు. వారిని జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ అభినందించారు.

4.4 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

గోరింటలో అక్రమంగా నిల్వచేసిన వైనం.. నిందితులపై 6ఏ, క్రిమినల్ కేసుల నమోదు


గోరింటలో తనిఖీ చేస్తున్న డీఎస్‌వో సత్యనారాయణరాజు

కలెక్టరేట్(కాకినాడ), జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 4.4 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం (పీడీఎస్)ను జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుద్రరాజు సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో బృందం సోమవారం రాత్రి దాడి చేసి సీజ్ చేసింది. స్థానికుడు రాగంశెట్టి స్వామి రేషన్ బియ్యం అక్రమంగా నిల్వచేసి లారీల్లో లోడ్ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో హుటాహుటిన డీఎస్‌వో ఆధ్వర్యంలో అధికారులు దాడి చేసి బియ్యాన్ని సీజ్ చేశారు. డీఎస్‌వో సత్యనారాయణరాజు మాట్లాడుతూ రాగంశెట్టి స్వామి అక్రమంగా తన ఇంటి వెనుక ఉన్న షెడ్‌లో పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచి రాత్రివేళల్లో బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్టు సమాచారం వచ్చిందన్నారు. రేషన్‌కార్డుదారుల నుంచి కిలో రూ.15కు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో కిలో రూ.18కి విక్రయిస్తున్నారన్నారు.స్వామిపై 6(ఎ) కేసుతో పాటు పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయించామన్నారు.

గుర్తింపు పెద్దదే!

పెద్దాపురం సిల్క్‌కు జాతీయ స్థాయిలో ఖ్యాతి

- వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద కేంద్రం నుంచి అవార్డు
- ఇక దేశవ్యాప్తంగా ప్రాచుర్యం
- మరింత ప్రోత్సాహం
- మెరుగుపడనున్న చేనేత కుటుంబాల జీవన స్థితిగతులు

పెద్దాపురం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టు సిల్క్‌కు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఓడీఓపీ) పథకం కింద కేంద్రం ఈ అ వార్డును అందించింది. తమ నైపుణ్యానికి తగిన గుర్తింపు కోసం ఎంతోమంది చేనేత కార్మిక కుటుంబాలు ఎదురుచూశాయి. వారి ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చింది. జాతీయస్థాయి అవా ర్డును జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఢిల్లీలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

డిసెంబరులో కేంద్ర బృందం పర్యటన..

గతేడాది డిసెంబరులో కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్య టించి పరిశీలన చేసింది. ఈ సందర్భంగా ఇక్కడ చేనేత వస్త్రాలను ప్రత్యేకత, నాణ్యతను వారు పరిశీలించారు. వీటికి సంబం ధించిన వివరాలను జిల్లా జౌళీశాఖ ఏడీ బృంద సభ్యులకు వివరించారు. పెద్దాపురం పట్టు సిల్క్‌తో తయారు చేసిన చీర లు, ధోతీలు, పంచెలు, ఉత్పత్తులు, అమ్మకాలు, వారి జీవన స్థితి గతులపై కేంద్ర బృందానికి నివేదికలు అందించారు. పెద్దాపురం సిల్క్ వస్త్రాలు నేయడానికి ప్రత్యేక నైపుణ్యం ఉండాలి. ధోతీలకు అంచులు పలు విధాలుగా నేయాల్సి ఉంటుంది. ఎంతో నైపు ణ్యం ఉంటే కానీ ఇటువంటి వస్త్రాలను తయారుచేయడం కుదరని పని.

చారిత్రక ప్రాధాన్యం...

సంప్రదాయ మగ్గాలపై నేసిన ధోతీలు, పంచెలు, చీరలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. తాజాగా కేంద్రం జాతీయ అవార్డు ప్రకటించడంతో పెద్దాపురం సిల్క్ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. చేనేతల కష్టం సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత లభించింది. పెద్దాపురం సిల్క్‌కు చారిత్రక ప్రాధాన్యం ఉంది. స్వాతంత్ర పోరాటంలో ఈ వస్త్రాలు ప్రముఖ పాత్రను పోషించాయని స్థానికులు చెబుతారు. మహాత్మాగాంధీ పిలుపు తో ప్రజలు విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి స్థానిక నేత కార్మికులు నేసిన వస్త్రాలను ధరించి ఉద్యమంలో పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలకు పెద్దాపురం చేనేత కార్మికులు సిద్ధహస్తులు. జాతి పిత మహాత్మా గాంధీ 1929, 1933లో రెండుసార్లు పెద్దాపురంలో పర్యటించారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే పట్టు వస్త్రాలు నాణ్యతను చూసిన గాంధీజీ చాలా ముగ్ధులై దానికి స్వదేశీ పట్టు అనే బిరుదును సైతం ఇచ్చారు.



పెద్దాపురం పట్టుచీరలు

18వ దశకంలో వీవర్స్ సొసైటీ ప్రారంభం...

పెద్దాపురం వీవర్స్ సొసైటీ 18వ దశకంలో ప్రారంభంలో బ్రిటీష్‌వారు స్థాపించిన సమయంలో ముప్పన సోమరాజు ముప్పన వీర్రాజు సోదరులు మల్బరీ సిల్క్ నూలు ఉత్పత్తిని చేయడం ప్రారంభించారు. దీనిని సిల్క్ ట్విస్టింగ్ అని పిలి చేవారు. పెద్దాపురంలో నేత కార్మికులకు ధోతీలను నేయడానికి పంపిణీ చేశారు. మల్బరీ పట్టు నూతుల వెంట్రుకల తీగలా మొత్తగా ఉంటుంది. ఇది నేయడం కష్టంతో కూడుకున్న పని. నేత కార్మికులు వస్త్రం మృదువైన ఆకృతిని పొందడానికి సుమారు ఐదు నుంచి ఆరు సంవత్సరాలు పట్టింది. పెద్దాపురంలో రెండు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలు నేత కార్మికులను సిల్క్ ధోతీలు, షర్టింగ్, చీరలు నేయడంలోనే ఉంటారు. పెద్దాపురం చేనేత సొసైటీ సుమారు మూడు నుంచి నాలుగు కోట్ల వార్షిక టర్నోవర్‌తో కొనసాగుతుంది. 1996లోనే పెద్దాపురం సిల్క్ కుప్పడం ఉత్పత్తి ప్రారంభమయ్యింది. అలాగే ధోతీలు బాగా ప్రాచుర్యం పొందాయి. 1977లో సరిహద్దు భాగం నుంచి నూలును తిప్పికొట్టడం, తిప్పడం సులభతరం చేయడం ద్వారా పురోగతిని సాధించాయి. పెద్దాపురం సిల్క్ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించాయి.



1913లో స్థాపించిన పెద్దాపురం సిల్క్ ఫ్యాక్టరీలో కార్మికులు

అప్పట్లో సంచలనం..

చౌడువాడ ఎస్టేట్ జమిందార్లు, ముప్పన సోదరులు 1913లో పెద్దాపురంలో శ్రీలక్ష్మీ సిల్క్ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్స్ పేరుతో సిల్క్ ఫ్యాక్టరీని స్థాపించారు. అప్పట్లో కొన్ని పరికరాలు జర్మనీ నుంచి దిగుమతి చేసుకుని డీజీ సెట్ల ఉత్పత్తి చేయబడిన వి ద్యుత్తుతో ఫ్యాక్టరీని నడిపేవారు. అప్పట్లో ఇది ఒక సంచలనం. పెద్దాపురం అప్పటికి ఇంకా విద్యుదీకరణ జరగనేలేదు. సుమారు వెయ్యి మంది కార్మికులు ఈ సిల్క్ ఫ్యాక్టరీలో పనిచేసేవారు. కాకినాడ సముద్రం నుంచి చైనా, జపాన్ నుంచి ముడి సరుకుని దిగు మతి చేసుకునేవారు. తయారు చేసిన వస్త్రాలను సిలోన్, బర్మా, సిగపూర్, ఇంగ్లాండ్, తదిర దేశాలకు ఎగుమతి చేసేవారు.

చాలా గర్వించదగ్గ విషయం



పెద్దాపురం సిల్క్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకంలో భాగంగా అవార్డు లభించింది. జాతీయ స్థాయిలో పెద్దాపురం సిల్క్‌కు గుర్తింపు రావడం ద్వారా చేనేత కుటుంబాల జీవన ప్రమాణాలు సైతం మెరుగు పడతాయి.

కె.పెద్దిరాజు, అసిస్టెంట్ డైరెక్టర్
జిల్లా చేనేత, జౌళిశాఖ, కాకినాడ

ఎట్టకేలకు...

సత్యదేవుడి సన్నిధిలో ప్రసాద్ స్కీం పనులకు టెండర్లు ఖరారు

అన్నవరం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో కేంద్రప్రభుత్వ నిధు లతో నిర్మించనున్న ప్రసాద్ స్కీం పనుల టెం డర్లు ఎట్టకేలకు ఖరారయ్యాయి. రూ.18.98 కోట్లతో ఈ పనులకు టెండర్లు పిలవగా రాజ మహేంద్రవరానికి చెందిన ఒక గుత్తేదారు 3.65 శాతం లెస్‌కు కోడ్‌చేయడంతో దానిని ఆ మోదించినట్టు టూరిజంశాఖ అధికారులు తె లిపారు. గతేడాది ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ ఈ పనులను జమ్మూ, కాశ్మీర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించినా పలు కారణాలతో పిలిచిన టెండర్లు రద్దు చేశారు. ఈ నిధులతో టీటీడీ సత్రం కూల్చిన ప్రదేశంలో అన్నదాన భవనం, క్యూకాంప్లెక్స్, అధునాతనమైన మరు గుదొడ్లు, రెండు ఎలక్ట్రికల్ బస్సులు సమకూర నున్నాయి. ప్రధానంగా అన్నవరం దేవస్థా నంలో పూర్తిస్థాయిలో అన్నదాన భవనం లేక పోవడంతో భక్తులు అసంతృప్తి చెందుతున్నా రు. పనులు వేగంగా పూర్తయితే సత్యదేవుడి సన్నిధిలో ఉచిత అన్నదానం కష్టాలు గట్టెక్క నున్నాయి. ఈనెలాఖరు లేదా వచ్చేనెల మొద టివారంలో పనులు ప్రారంభించేందుకు పర్యా టకశాఖ అధికారులు సిద్ధం అవుతున్నారు.

చోరీ కేసుల్లో ఐదుగురి అరెస్ట్

రూ.17.50 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం



సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్

కాకినాడ రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.17.50 లక్షల విలువచేసే 135 గ్రాము ల బంగారు ఆభరణాలు, 1567 గ్రాముల వెండి ఆభరణాలు, పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీ నం చేసుకున్నట్టు కాకినాడ ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. కాకినాడ డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణతో కలిసి చోరీలకు సంబంధిం చిన వివరాలను వెల్లడించారు. 5 కేసుల్లో నింది తులైన కాకినాడ జగన్నాథపురం సత్యదేవనగర్ ప్రాంతానికి చెందిన గంపల సతీష్, యానాం బాలయోగి నగర్ ప్రాంతానికి చెందిన మల్లాడి దుర్గాప్రసాద్, కాకినాడ గొడారిగుంటకు చెందిన కాలాడి అర్జునరావు, బిక్కవోలు మండలం బల భద్రపురానికి చెందిన గొర్రిపూడి వెంకటరమణ ను అరెస్టు చేశామన్నారు. అదేవిధంగా కాకినాడ పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెండు కేసుల్లో ఏటిమొగకు చెందిన రేకాడి వెంకటేశ్వర్లును అ రెస్టు చేసినట్టు తెలిపారు. అనంతరం సీఐ చైత న్యకృష్ణ మాట్లాడుతూ ఎవరైనా ఇతరప్రాంతా లకు వెళ్లినప్పుడు దొంగలకు కనిపించే విధంగా బయటిగేటుకు తాళం కప్పలు వేయవద్దని ఎల్ హెచ్‌ఎంఎస్‌ని ఉపయోగించుకోవాలని సూచిం చారు. సమావేశంలో క్రైం సీఐ వి.కృష్ణ, కాకినాడ పోర్టు సీఐ సునీల్ కుమార్, ఇంద్రపాలెం ఎస్ఐ వీరబాబు పాల్గొనగా నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

తునిలో చోరీ

రూ.10 లక్షల విలువైన బంగారం, రూ.4వేల నగదు అపహరణ



ఇంటిని పరిశీలిస్తున్న క్లూస్ టీం

తుని రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): కాకి నాడ జిల్లా తుని పట్టణంలో చోరీ జరిగింది. రాజా బుల్లిబాబు వీధి సమీపంలోని కోమాకుల వారి వీధిలో నక్కా లోకేష్ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగలు పడ్డారు. ఇంటి తాళాలు పగల గొట్టి రూ.10 ల క్షల విలువైన బంగారం, రూ.4 వేల నగదు ఎత్తుకెళ్లారని బాధితులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు ప్రారంభి ంచారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది.

జీజీహెచ్‌లో విద్యార్థినులపై లైంగిక వేధింపులు..

నిందితులను ఉద్యోగాల నుంచి తొలగించాలి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

బాధిత విద్యార్థినులతో సమావేశం



మీడియాతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శైలజ

జీజీహెచ్(కాకినాడ) జూలై 14 (ఆంధ్రజ్యోతి) కాకినాడ రంగరాయ వైద్య కళాశాల అనుబంధ మైన జీజీహెచ్‌లో పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ల్యాబ్ అటెండె ంట్, టెక్నీషియన్, మరో ఇద్దరిని ఉద్యోగాల నుంచి పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వానికి సూచిస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తెలిపారు. ఆమె సోమ వారం మధ్యాహ్నం రంగరాయ కళాశాలను సం దర్శించి బాధిత విద్యార్థినులను కలిసి వారి పట్ల అటెండెంట్, టెక్నీషియన్‌లు పాల్పడిన అకృత్యా లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు నిర్భ యంగా వివరాలను తెలియజేసేందుకు కళా శాల ఆడిటోరియంలోని ప్రత్యేక గదిలో ఇతరులు ఎవరినీ అనుమతించకుండా బాధిత విద్యార్థిను లతో డాక్టర్ శైలజ ఏకాంత సమావేశం నిర్వహిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్, అధ్యాపకులు, ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ సభ్యులతో కూడా సమావేశమై భవిష్యత్తులో వి ద్యార్థినుల పట్ల అనుచిత వ్యవహారాల నిరోధాని కి చేపట్టవల్సిన చర్యలను సూచించారు.

అత్యంత హేయమైన చర్య

అనంతరం శైలజ మీడియాతో మాట్లాడుతూ ఆర్‌ఎంసీ పారా మెడికల్ విద్యార్థినులపై జరిగిన దురాగతాల పట్ల ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశా రు. చదువుకునేందుకు సుదూర ప్రాంతాల నుం చి వచ్చిన పేద కుటుంబాలకు చెందిన మైనర్ బాలికలు, యువతలు లైంగిక వేధింపులతో మా నసికంగా క్షోభకు గురికావడం బాధాకరమన్నా రు. న్యాయం జరుగుతుందో లేదోనన్న సంశ యం, పరీక్షలో ఫెయిల్ చేస్తారేమో, శిక్షణలో ఇ బ్బందులు కలిగిస్తారేమోనన్న భయాలతో వేధిం పులకు గురైన విద్యార్థినులు, ఉద్యోగినులు పై అధికారులకు ఫిర్యాదు చేయకుండా మౌనంగా వారిలో వారే కుమిలిపోతున్నారన్నారు. తమ ప ట్ల జరిగిన అకృత్యాలు మరొకరికి జరగకూడదని ధైర్యంగా ఫిర్యాదు చేసిన బాధిత విద్యార్థినులను చైర్‌పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు. కళాశా లకు అనుబంధంగా జీజీహెచ్‌లో పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్ కళ్యాణ్‌చక్రవర్తి, టెక్నీషియన్‌లు బి.జిమ్మిరాజు, ప్రసాద్, గోపాల్‌కృష్ణ జుగుప్సాకర మైన రీతిలో విద్యార్థినుల ఫోటోలు తీసి వన్‌టై మ్ యూజ్ మోడ్‌లో మెస్సేజ్‌లుగా పంపి పైశా చిక ఆనందం పొందుతూ మానసిక వేదనకు గు రి చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు.

విచారణలో విస్తుపోయే నిజాలు

అలాగే నలుగురు నిందితులపై విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయన్నారు. ఆ నలుగురు గతంలో కూడా జీజీహెచ్‌కు వచ్చే మ హిళా రోగులు, వారి బంధువుల పట్ల లైంగిక వే ధింపులకు పాల్పడేవారని విద్యార్థినులు తనకు వివరించారన్నారు. దీనిపై 60మంది విద్యార్థిను లు ఈ నెల 8న బయోకెమిస్ట్రీ విభాగాధిపతికి ఫిర్యాదు చేసి 9వ తేదీన ఆర్‌ఎంసీ ప్రిన్సిపాల్ డా క్టర్ విష్ణువర్ధన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశా రన్నారు. ఈ ఫిర్యాదులపై కళాశాల ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటి విచారించి కమిటి సమర్పిం చిన నివేదిక ఆధారంగా నిందితులు నలుగురిని ప్రిన్సిపాల్ సస్పెండ్ చేశారన్నారు. బాధిత విద్యా ర్థినులలో మైనర్‌లు కూడా ఉన్నందున నిందితు లపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశా రన్నారు. నిందితులు తాము రెగ్యులర్ ఉద్యోగుల మని, తమను ఎవరూ ఏమి చేయలేరనే దీమా తో ఇటువంటి అకృత్యాలకు పాల్పడ్డారని ఇటు వంటి వారందరికి గట్టి హెచ్చరికగా నలుగురిని ఉద్యోగ విధుల నుంచి పూర్తిగా తొలగించాలని మహిళా కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుం దన్నారు. బాధిత విద్యార్థినులను కళాశాలలో, జీజీహెచ్‌లో అధికారులు లేదా సిబ్బంది ఎవ రైనా టార్గెట్ చేసే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరిం చారు. మహిళల రక్షణకు కళాశాలలు, కార్యాల యాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లయి ంట్స్ కమిటీపై విద్యార్థినులకు, ఉద్యోగినులకు అవగాహన కల్పించి వారిలో ధైర్యంతో పాటు భరోసా కల్పించాలని చైర్‌పర్సన్ అధికారులను కోరారు. తమ పట్ల జరిగే లైంగిక అకృత్యాలను ఎదురించే ధైర్యాన్ని ఆడబిడ్డల్లో తల్లిదండ్రులు పె ంపొందించాలని డాక్టర్ శైలజ కోరారు. అనం తరం సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా, కాకినాడ ఎస్‌డీపీవో మనీష్‌దేవరాజ్ పాటిల్, ఆర్‌ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, ఐసీడీఎస్ పీడీ సీహెచ్‌ఎస్‌కే దుర్గాదేవి, జీజీహెచ్ సూపరిండెం టెంట్ డాక్టర్ లావణ్యకుమారి, అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, డిప్యూటీ సూపరిండెంటెంట్ డాక్టర్ పద్మ నాభన్ శ్రీనివాసన్, ఆర్‌ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఏపీఎస్సీహెచ్‌ఈ ఆదేశాలతో తనిఖీలు

జేఎన్టీయూకే ఇన్‌చార్జి రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

జేఎన్టీయూకే, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో ఏపీఎస్సీహెచ్‌ఈ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగిందని ఇన్‌చార్జి రిజి స్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. నిజ నిర్ధా రణ కమిటీ(ఎఫ్‌ఎఫ్‌సీ) సిఫార్సుల మేరకు 20 25-26 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్‌లో సుమారుగా 62,000 సీట్లు అందుబాటులో ఉ ండే అవకాశం ఉందన్నారు. 106 ఇంజనీరింగ్ కళాశాలలకు తనిఖీలు జరిగాయని, ఫార్మ సీలో 34 కళాశాలలకు సుమారుగా 3,950 సీట్లు, 9 ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో 16,068 సీట్లు అందుబాటులో ఉండే అవకాశం ఉంద న్నారు. ఏపీఈఏపీసెట్‌లో వెబ్‌ఆప్షన్ల నమోదు కు ఈనెల 18 వరకూ అవకాశం ఉందన్నారు.

మండెల శ్రీరామమూర్తికి పుత్రికా వియోగం

యానాం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఏపీ యూడబ్ల్యూజే తూర్పుగోదావరి జిల్లా కన్వీ నర్, రాజమండ్రి ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు మండెల శ్రీరామమూర్తి ప్రథమ కుమార్తె సత్తి తేజస్విని (28) సోమవారం హఠాన్మర ణం చెందారు. తన భర్త సత్తి హరిచంద్ర ప్రసాద్‌తో కలిసి తేజస్విని మోటార్ సైకిల్ పై యానాం వస్తుండగా మార్గమధ్యంలో నీలపల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు సమీపాన స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. మండుటెండలో ప్రయాణం చేసిన ఆమె మంచినీరు తాగు తూ అక్కడే కుప్పకూలిపోయారు. తీవ్ర గం డెపోటు రావడంతో వెంటనే యానాం ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తేజ స్విని మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించా రు. కోరింగ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు. అంత్యక్రియల నిమిత్తం మృ తదేహాన్ని రాజమండ్రి తరలించారు. శ్రీరామ మూర్తిని పెద్దాపురం ఎమ్మెల్యే ఎన్.చిన రాజప్ప పరామర్శించి సంతాపం తెలిపారు.

కత్తితో దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

కరప, జూలై 14(ఆంధ్రజ్యోతి): వరుసకు మామ అయిన వ్యక్తిపై అల్లుడు కత్తితో దాడి చేసిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసిన ట్టు ఎస్ తోట సునీత తెలిపారు. కాకినాడ జి ల్లా కరప గ్రామానికి చెందిన భేరి చంద్రశేఖ ర్ ఆస్తి తగాదాల నేపథ్యంలో సోదరుడి మా వయ్య అమజాల వీరరాఘవపై ఆదివారం మధ్యాహ్నం కత్తితో దాడి చేసి గాయపర్చిన విషయం తెలిసిందే. బాధితుడి ఫిర్యాదు మేర కు హత్యాయత్నం కింద కేసు నమోదు చే సిన కరప పోలీసులు సోమవారం నిందితు డిని అరెస్ట్ చేసి కాకినాడ కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు.



నిందితుడిని విచారిస్తున్న కరప ఎస్ఐ

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

జగ్గంపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాకి నాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి నలు గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.11, 300 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చే శామని సీఐ వైఆర్‌కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. పేకాట,బొమ్మ బొరుసు, క్రికెట్ బెట్టింగ్ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కోడిపందాలపై పోలీసుల దాడి

20 మంది అరెస్ట్

గోపాలపురం, జూలై14 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మం డలం వెంకటాయపాలెం, దొండపూడి గ్రామ శివారుల్లో రహస్యంగా నిర్వహిస్తు న్న కోడి పందాలపై ఎస్ఐ పీ.మనోహర్ తన సిబ్బందితో సోమవారం దాడి చేశారు. ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3800 నగదు, 2 కోడిపుంజులు, 2 కోడికత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా దొండపూడిలో నిర్వహిస్తున్న కోడిపందాలపై దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 8020 నగదుతో పాటు 2 కోడిపుం జులు, 2 కోడికత్తులు స్వాధీనం చేసుకున్నా మని పేర్కొన్నారు. రెండు చోట్ల కోడి పందాల్లో పట్టుబడిన 20మందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరు స్తామని ఎస్ఐ మనోహర్ తెలిపారు.

సంస్థాన సత్రం ఇన్‌చార్జి ఈవో మార్పు

నూతన ఈవోగా శివబాబు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పిఠాపురం, జూలై 14 (ఆంధ్ర జ్యోతి): కాకి నాడ జిల్లా పిఠాపురం లోని సంస్థాన సత్రం కార్యనిర్వహ ణాధికారి బాధ్యతల నుంచి నున్న శ్రీరాములును తప్పిస్తూ దేవదాయశాఖ ఆదేశాలు జారీ చేసింది. పిఠాపురం సంస్థానస త్రానికి తొండంగిలో ఉన్న 511 ఎకరాల భూములను కౌలుకు సాగు చేసుకునే హక్కు నిమిత్తం నాలుగుసార్లు వేలం ప్రకటన ఇచ్చి నిర్వహించకుండా నే హాస్యాస్పదమైన కారణా లతో అర్థాంతరంగా వాయిదా వేయడం, గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో కౌలుకు పొందిన వారికే మేలు చేసే ందుకే దేవదాయశా ఖాధికారులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని వివరిస్తూ ఆంధ్రజ్యోతిలో ఐదో సారీ శీర్షికతో సోమవారం వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై దేవదాయశాఖ ఉన్నతాధికారులు సీరి యస్‌గా స్పందించారు. సంస్థానసత్రం ఈవోగా ఉన్న నున్న శ్రీరాములను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనను కుంతీమాధవస్వామి గ్రూపు దేవాలయాలకు పరిమితం చేశారు. సంస్థాన సత్రం ఈవోగా కాకినాడ సమీపంలోని తూరంగేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వ హణాధికారి గెద్దనాపల్లి శివబాబుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. తక్షణం విధుల్లో చేరాలని ఆయనను అధికారులు ఆదేశించారు.

కౌలు వేలం పాటల ప్రారంభం

తొండంగి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నాలు గుసార్లు వాయిదా పడిన పిఠాపురం సంస్థాన స త్రం భూముల కౌలు వేలం పాటలు ఎట్టకేలకు సోమవారం ప్రారంభమయ్యాయి. తొండంగి రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈవో శ్రీరాములు, గ్రేడ్ వన్ ఈవో ఎం.వీరభద్ర రావు, ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో పాట లు ప్రారంభించారు. 511.76 ఎకరాల భూమిని బిట్లుగా విభజించి శనివారం వరకూ 6రోజుల పాటు వేలం పాటలు నిర్వహించనున్నారు. మొ దటి రోజు 61.90 ఎకరాలకు మూడేళ్ల కాలానికి వేలం నిర్వహించగా 30మంది రైతులు రూ.5, 94,400కు కౌలును దక్కించుకున్నారు. గతంలో రూ.5,79,300కు పాట వెళ్లగా ఈ ఏడాది రూ. 15,100 పెరిగింది. పిఠాపురం రాజారావు వెంక టమహీపతి రామ రత్నారావు పర్యవేక్షించారు.

రీ అసెస్‌మెంట్ సర్వేలో 60 భవనాలు గుర్తింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సర్పవరం జంక్షన్, జూలై 14 (ఆంధ్ర జ్యోతి): కాకినాడ రూరల్ మండలంలో 10 వేలు చదరపు అడుగుల విస్తీర్ణం (ఎస్‌ఎఫ్‌టీ) దాటిన సుమారు 60 భవనాలను గుర్తించడం జరిగినట్టు ప్రభుత్వ మార్గదర్శకాల పంచాయ తీలకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుం టున్నట్టు డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాంజనే యులు తెలిపారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన సక్రమంగా సాగని రీ అసెస్‌మె ంట్ సర్వే కథనంపై ఆయన స్పందించారు. ఇ ప్పటికి గుర్తించిన 60 భవన యాజమానులకు నోటీసులు ఇచ్చేందుకు వీలుగా కమిషనర్‌కు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. అనం తరం సదరు భవన యాజమానులకు పంచా యతీ కార్యదర్శుల ద్వారా నోటీసులు జారీ చేసి, నిబంధనల మేరకు పన్ను సవరణ చేసి ఆస్తి పన్ను కట్టించుకోవడం జరుగుతుంద న్నా రు. తిమ్మాపురంలో 2, రమణయ్యపేటలో 11, వాకలపూడి 6, వలసపాకల తదితర గ్రామా ల్లో 60 భవనాలు గుర్తించామన్నారు. తిమ్మా పురంలో కాలేజీ నిర్వాహకులకు గ్రామ కార్య దర్శి ద్వారా నోటీసు జారీ చేశామని చెప్పారు.

హడలెత్తించిన ఆరడుగుల నాగుపాము

ఉప్పలగుప్తం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చిన గాడవిల్లి మార్కెట్ వద్ద కళ్యా ణం నరసింహం ఇంటి పెరట్లో కోళ్లగూడులో ఆరడుగుల గోధు మ తాచు పాము ప్రవేశి ంచ డంతో కుటుంబ సభ్యులు హ డలెత్తిపోయారు. స్థానికులు వ చ్చి పామును చూసి భయాం దోళనలకు గురయ్యారు. సమా చారం అందుకున్న భీమనపల్లి కి చెందిన స్నేక్ క్యాచర్ జంప న గణేష్‌వర్మ పామును బం ధించి సురక్షిత ప్రదేశంలో వ దిలాడు. ఆ పాముకు సుమా రు 60 ఏళ్ల వయస్సు ఉంటుం దని గణేష్‌వర్మ తెలిపాడు.



గోధుమతాచును పట్టుకున్న గణేష్‌వర్మ

కొంచెం ఇష్టం కష్టం

ఓ కోతి రాజమహేంద్రవరం పుష్కర్‌ఘాట్ వద్ద దానిని ఆడించే బాలుడిని ఆట పట్టించింది. అంతటితో ఆగకుండా అక్కడికి వచ్చిన కుక్కతో ఆడింది.. అరిచింది. కొట్టింది.. కోపం చూపింది.. ఆ వెంటనే నువ్వు నేను ఫ్రెండ్స్ అంటూ దానిపై కూర్చుని వెళ్లింది. ఆ చిత్రాలే ఇవి...

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం





లైంగిక వేధింపులపై విచారణ

అమలాపురం టౌన్,జూలై14(ఆంధ్రజ్యోతి): జలవనరుల శాఖ డీఈ శ్రీనివాసరావు కొంత కాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు ఆ కార్యాలయంలో పనిచేస్తోన్న ఆఫీస్ సబార్డినేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈఘటనపై పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో సోమవారం విచారణ చేపట్టారు.

మధ్యవర్తిత్వంతో ప్రయోజనాలు

రాజోలు, జూలై 14(ఆంధ్రజ్యోతి): లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యవర్తిత్వం ప్రయోజనాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఆచంట శ్రీనివాస్, మామిడిశెట్టి సాయిబాబు, ఏపుగంటి ఏడుకొండలు, జేహెచ్ సాగర్, జి.పద్మ, మెడబల రాజకుమార్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి సార్!

సమస్యలపై కలెక్టరేట్‌లో వినతులు

అమలాపురం టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో సోమవారం డీఆర్వో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా నుంచి వచ్చిన పలువురు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

శ్మశానవాటికకు రక్షణ కల్పించాలి
బట్ట శ్రీనివాసరావు, శ్రీను, హసన్‌బాద, రామచంద్రపురం మండలం



శ్మశానవాటిక ఆక్రమణలు తొలగించి రక్షణ కల్పించి అభివృద్ధి చేయాలని కోరుతూ హసన్‌బాద గ్రామస్థులు పీజీఆర్ఎస్‌లో అర్జీ అందించారు. 2010లో సర్వే నిర్వహించగా 1.74ఎకరాల్లో శ్మశానవాటిక ఉందని అధికారులు ధ్రువీకరించారు. అయితే ఆ భూమిలో 1.02 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్టు అధికారులే నిర్ధారించారు. 2022లో కలెక్టర్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మరోసారి అర్జీ అందించాం. ఆక్రమణలు తొలగించి శ్మశానవాటికను అప్పగించాలని కోరాం. అయితే నేటికీ శ్మశానవాటిక ఆక్రమణదారుల చెరలోనే ఉంది. శైవుల శ్మశానవాటికను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అభివృద్ధిచేసి అప్పగించాలని గ్రామానికి చెందిన బట్ట శ్రీనివాసరావు, కాల్దారి ప్రసాదరావు, ఆంద్ర సాంబశివరావు, చందన శ్రీనివాస్, కాలెపు గంగాధరం అర్జీ అందించారు.

షేర్ క్యాపిటల్‌పై వడ్డీ చెల్లించాలి
మామిళ్లపల్లి రాజారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రంగాపురం



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కట్టిన షేర్ క్యాపిటల్‌పై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీ బ్యాంకు పదమూడేళ్లుగా వడ్డీ చెల్లించడం లేదు. సొసైటీలకు తద్వారా రైతులకు ఆరుశాతం వడ్డీ చెల్లించాల్సి ఉంది. లక్షలాదిగా పేరుకుపోయిన బకాయిలను విడుదల చేయాలని పలు పర్యాయాలు అర్జీలు అందించాం. అయినా న్యాయం జరగడం లేదు. బకాయి పడ్డ వడ్డీ రాయితీని సహకార సంఘాలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

తప్పుడు రిజిస్ట్రేషన్‌పై దర్యాప్తు జరపాలి
సానబోయిన లక్ష్మణకుమార్, బెండమూర్లంక



అమలాపురం టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అల్లవరం మండలం బెండమూర్లంకలో 2.50 సెంట్ల స్థలాన్ని నకిలీ ఇంటి పన్ను రశీదుతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్‌లో సానబోయిన లక్ష్మణకుమార్ అర్జీ అందించారు. తాత సత్యనారాయణకు చెందిన ఇంట్లో ఉంటూ గతంలో ఇంటిపన్ను సైతం చెల్లించాం. కొంత కాలం క్రితం కుటుంబమంతా భద్రాచలంలోని చర్ల గ్రామానికి వలసవెళ్లాం. ఆ సమయంలో సమీప బంధువు నకిలీ ఇంటి పన్ను రశీదును సృష్టించి తన భార్య పేరున తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకోవడమే కాకుండా ఇంటిని కబ్జా చేసిన వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికీగ్రామ పంచాయతీలో తాత సానబోయిన సత్యనారాయణ పేరునే ఇంటి పన్ను ఉందని సంబంధిత వివరాలతో కూడిన అర్జీని కలెక్టరేట్‌లో అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- పలుచోట్ల 'సుపరిపాలన' కార్యక్రమాలు

అమలాపురం రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. ఎ.వేమవరప్పాడులో సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, టీడీపీమండల అధ్యక్షుడు చొల్లంగి సత్యసాయిబాబా, ప్రధాన కార్యదర్శి దేవరపల్లి వీరేష్‌కుమార్‌లు పాల్గొని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. సమస్యలను ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు కొమ్మాబత్తుల ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు యిళ్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నక్కా తులసీఅంబేడ్కర్, కట్టా పురుషోత్తం, యల్లమిల్లి గిరి పాల్గొన్నారు.



అమలాపురం: ఎ.వేమవరప్పాడులో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

చేనేతల సంక్షేమానికి కృషి

ఉప్పలగుప్తం, జూలై 14(ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. చేనేత కార్మిక గ్రామం విలసవిల్లిలో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అరిగెల నానాజీ, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఎంపీటీసీ సలాది సురేఖావాణి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, మాజీ జడ్పీటీసీ అధికారి జయలక్ష్మి, కాశిన సత్యనారాయణ, బండారు సాయిబాబు, బీర శివరావు, అత్తిలి రాము, పిచ్చిక వీరభద్రరావు(డీఎం), నల్లా ఏసు పాల్గొన్నారు.

కూటమి పాలనలో గ్రామ స్వరాజ్యం

అల్లవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి):గ్రామ స్వరాజ్యం టీడీపీ కూటమి పాలనలోనే సాధ్యమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గోడిలంకలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటా ప్రభుత్వ పథకాలను వివరించారు. వేగిరాజు సుబ్బరాజు(శ్రీనురాజు), నడింపల్లి సుబ్బరాజు, కడలి వెంకటేశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, దాట్ల గోపీరాజు, అల్లు సత్తిబాబు, అల్లూరి గోపాలకృష్ణంరాజు, ముత్యాల బాబి, వేగిరాజు వెంకట్రాజు, కాకిలేటి సూర్యప్రకాష్, గెద్దాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీసుబ్బాలమ్మ ఆటో ఓనర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

అమలాపురంటౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అమలాపురం ఆర్టీసీ బస్టాండు సెంటర్‌లో నూతనంగా ఆవిర్భవించిన శ్రీసుబ్బాలమ్మతల్లి ఆటో ఓనర్స్ అంట్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ పతాకాన్ని అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, నాయకులు కల్వకొలను తాతాజీ, నల్లా చిట్టిబాబు, బొంతు బాలరాజు, సంసాని బులినాని, రేవు తిరుపతిరావు, నక్కా సంపత్‌కుమార్, దొంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షుడిగా బొంతు వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా దున్నాల వీరబాబు, కార్యదర్శిగా అమలదాసు చంటి, కోశాధికారిగా నేల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పిల్లి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

డ్రెయిన్‌ను బాగుచేయండి

మలికిపురం, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజోలు నియోజకవర్గంలోని శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై బీజేపీ రాజోలు నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు, మాలే శ్రీనివాసనగేష్ సోమవారం ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వినతిపత్రం అందజేశారు. శంకరగుప్తం డ్రెయిన్ డ్రెడ్జింగ్ కొంతమేర చేయాల్సి ఉందని, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఇప్పటికే వాటి కోసం ప్రతిపాదనలు పంపారని తెలిపారు. డ్రెయిన్ ముంపు వల్ల నియోజకవర్గంలో ఆయకట్టు తగ్గిందని, 14వేలఎకరాలు ఆయకట్టుఉండగా 2వేల ఎకరాలకు మాత్రమే పరిమితం అవుతుందని ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. ఈసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని సోము హామీ ఇచ్చారు.

వ్యవసాయాధికారికి సన్మానం

అమలాపురం రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అమలాపురం మండల వ్యవసాయాధికారిగా పనిచేసి బదిలీపై వెళ్లిన కడలి ధర్మప్రసాద్‌ను సోమవారం రెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కరాటం రత్నప్రసన్న-ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వ్యవసాయాధికారిగా ధర్మప్రసాద్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నెల్లి వెంకటలక్ష్మి, కరాటం సూర్యభాస్కరరావు, కొలిశెట్టి జయప్రకాష్, నల్లా సతీష్, దొరబాబు, రాజులపూడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు జగ్గిరెడ్డికి లేదు'

అంబాజీపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో భూదందాలు, ఇసుక, మట్టి మాఫియాలు చేసిన మీరు కూటమి ప్రభుత్వంపై విమర్శలుచేసే నైతిక హక్కు లేదని వైసీపీ నేత చిర్ల జగ్గిరెడ్డిపై టీడీపీ నియోజకవర్గ కోకన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ ఒక ప్రకటనలో మండిపడ్డారు. టీడీపీ ఎమ్మెల్యేలు రేషన్‌డిపోలు, డ్వాక్రా మహిళల నుంచి డబ్బులు తీసుకున్నారని ఆరోపించడంకాదని, ధైర్యం ఉంటే ఆధారాలతో నిరూపించాలని జగ్గిరెడ్డికి దాసరి సవాలు విసిరారు. చంద్రబాబు, పవన్, లోకేశ్‌ల గురించి మాట్లాడితే సహించేదిలేదన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

అంబాజీపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ ఎంపీడీవో కంచి శ్రీనివాస్ అన్నారు. ఇరుసుమండ సెయింట్ జోషఫ్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో సోమవారం తడి, పొడి చెత్తపై పంచాయతీ కార్యదర్శి ఆర్.ఏడుకొండలు చంటి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రకృతికి హాని కల్పించే ప్లాస్టిక్ కవర్లు, ఇతర సామగ్రికి స్వస్తి చెప్పి జూట్ బ్యాగ్స్ వినియోగించాలన్నారు. గ్రామంలో చెత్తను సంపద కేంద్రాలకు తరలించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికుల వంటా వార్పు



వంటా వార్పు నిర్వహిస్తున్న నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు

ముమ్మిడివరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36ప్రకారం జీతాలు పెంచాలని, గతంలో 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలకు జీవో ఇవ్వాలని, తల్లికి వందనంతో పాటు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగవిరమణ వయసు 62ఏళ్లకు పెంచాలని తదితర డిమాండ్లతో ఆదివారం నుంచి వారు సమ్మె చేపట్టిన విషయం విదితమే. దీక్షా శిబిరాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలు పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి సమ్మె విరమింప చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్.అరుణకుమార్, వి.వెంకటేశ్వర్లు, ఎస్.అజయ్‌కుమార్, జి.రమేష్, వై.రమణ, ఎ.సత్తిబాబు, వి.ప్రసాద్, ఎస్.రామరాజు, జి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, కె.శివ, కె.గోవిందు, కె.శరత్ తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు విళ్ల వీరాస్వామినాయుడు, జనసేన పార్టీ నాయకులు యమంచిలి బాలరాజులు సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు.

అండర్-11కు ఎంపికైన మేఘన, సింధు



మలికిపురం, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో ఈనెల12,13 తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపికల్లో అండర్-11 డబుల్స్ విభాగంలో మలికిపురం శ్రీరామా బ్యాడ్మింటన్ అకాడమికి చెందిన గుబ్బల మేఘన, గుబ్బల సింధు ప్రథమస్థానంలో నిలిచారు. అండర్-11 బాలికల సింగిల్స్ విభాగంలో గుబ్బల సింధు ద్వితీయ స్థానం సాధించినట్టు అకాడమి చైర్మన్ దెందుకూరి రాంబాబురాజు తెలిపారు. మేఘన, సిందులను, అకాడమి కోచ్ హరికృష్ణలను అభినందించారు. వీరిద్దరు 6వ తరగతి చదువుతోన్నట్టు తెలిపారు. సఖినేటిపల్లి మండలపరిషత్ ఉపాధ్యక్షుడు గుబ్బల అంజి కుమార్తెలు వీరు.

రెడ్‌క్రాస్ సాయం

అమలాపురం రూరల్, జూలై14(ఆంధ్రజ్యోతి): కామనగరువులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వంకోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశాలతో సోమవారం సాయం పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ), తహశీల్దార్ పలివెల అశోక్‌ప్రసాద్ బాధిత కుటుంబాలకు వంట సామగ్రి, టార్పాలిన్, బియ్యం, కూరగాయలు, దుస్తులు అందజేశారు. సంయుక్త కార్యదర్శి జల్లి సుజాత, సొసైటీ సభ్యులు బీవీ హనుమంతరావు, ఓ.బాలరాజు, పట్నాల రమణ, శేఖర్, బి.శివరామ్, సర్పంచ్ నక్కా అరుణకుమారి-చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వహించకూడదు



శిక్షణ పొందిన బీఎల్‌వోలకు సర్టిఫికెట్లు అందించిన జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు

పి.గన్నవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్ విధుల్లో అలసత్వం వహించకూడదని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, జిల్లా పరిషత్ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు బీఎల్‌వోలకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల బీఎల్‌వోల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియలోని అంశాలను ప్రజల్లోకి వెళ్లి స్వయంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తులు నింపే సమయంలో ఒక చోట కూర్చుని అసత్య వివరాలను నమోదు చేయకూడదన్నారు. ఓటు నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫారమ్స్ (6,7,8)లోని వివరాలను ప్రతీ బీఎల్‌వో విధిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో ఓటు పరిశీలనకు వెళ్లాలన్నారు. మూడు రోజులుగా నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న శిక్షణా తరగతులు సోమవారంతో ముగిసాయన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించి శిక్షణకు సంబంధించి సర్టిఫికెట్లను బీఎల్‌వోలకు అందించారు. నియోజకవర్గ అసిస్టెంట్ ఓటు నమోదు అధికారి, తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ట్రైనర్ పి.నరసింహరావు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ స్వామీజీరావు, సిబ్బంది జెరీనా పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

అమలాపురం రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అమలాపురం తాలూకా ఎస్ఐ వై.శేఖర్‌బాబు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సోమవారం వన్నెచింతలపూడి జడ్పీ హైస్కూలు, తాండవపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వద్ద బ్రో అనే కార్యక్రమం తాలూకా పోలీసులు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం గుబ్బల నాగసత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిలకడగా వరద

యానాం, జూలై 14(ఆంధ్రజ్యోతి): యానాంలో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. ఎగువన కురిసిన వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తింది. జీఎంసీ బాలయోగి వారధి వద్ద వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదలడంతో యానాం గౌతమిగోదావరి మీదుగా వరద నీరు సముద్రంలోకి చేరుతుంది. యానాం రాజీవ్‌గాంధీ బీచ్‌లోని పలు పర్యాటక కట్టడాలు, పర్యాటక కేంద్రాలు వరద ముంపునకు గురయ్యాయి. పరిపాలనాధికారి మునిస్వామి వరద పరిస్థితిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ముంపు ప్రాంతాలను మునిస్వామి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ అఖిల్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

అమలాపురం టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అమలాపురం భూపయ్య అగ్రహారంలోని శ్రీలక్ష్మీగణపతిస్వామివారి 42వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ బహుళ చతుర్థిని పురష్కరించుకుని తెల్లవారుజాము నుంచి విశేష అభిషేకాలు జరిగాయి. సంకటహర చతుర్థి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పేరి కొండబాబు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

మామిడికుదురు, జూలై 14(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ స్వామి నిత్యాన్నదాన పథకానికి సోమవారం హైదరాబాద్‌కు చెందిన వాయువేగుల శ్రీరామారావు-శ్యామలా సుభద్ర దంపతులు 11,111 విరాళం అందించారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించి అభినందించారు.

మంత్రిగా జాన్‌కుమార్ ప్రమాణస్వీకారం




మంత్రిని సన్మానిస్తున్న సీఎం, గవర్నర్

యానాం, జూలై 14(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరిలో నూతన మంత్రిగా బీజేపీ ఎమ్మెల్యే జాన్‌కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. పుదుచ్చేరి రాజ్‌నివాస్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ కైలాస్‌నాథన్ జాన్‌కుమార్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం గవర్నర్, సీఎం రంగసామి నూతన మంత్రి జాన్‌కుమార్‌ను పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం ఇతర మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. అలాగే నామినేటెడ్ ఎమ్మెల్యేలు ఈ.తీపాంతన్, జీఎస్ఎస్ రాజశేఖరన్, సెల్వం వెలయుధన్‌లతో స్పీకర్ సెల్వం ప్రమాణస్వీకరం చేయించారు. ఈసందర్భంగా యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంత్రి జాన్‌కుమార్‌తో పాటు నామినేటెడ్ ఎమ్మెల్యేలను శాలువాలతో సత్కరించారు. వారికి బీజేపీ యానాం శాఖ అధ్యక్షుడు కనకాల రాజు అభినందనలు తెలిపారు.

'సీఐపై విశ్వరూప్ వ్యాఖ్యలు తగవు'

అల్లవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): రూరల్ సీఐ ప్రశాంత్‌కుమార్‌పై మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవీపీఎస్, బీఎస్పీకి చెందిన దళిత నాయకులు విశ్వరూప్ వ్యాఖ్యలను ఖండించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. అల్లవరం గోసంగివారి పేటలో కొందరు ఒక ఇంటిపై మూకుమ్మడి దాడిచేసి మోటారు సైకిల్‌ను దగ్ధంచేసి బీభత్సం సృష్టిస్తే విశ్వరూప్ వారిని వెనుకేసుకు రావడం కక్ష పూరితమని వ్యాఖ్యానించారు. నిజాయితీగా శాంతిభద్రతలు కాపాడుతున్న రూరల్ సీఐపై విశ్వరూప్ వ్యాఖ్యలు పోలీసు వ్యవస్థను కించపరిచేలా ఉన్నాయన్నారు. వడ్డి వీరాస్వామి, జిత్తుక సత్యనారాయణ, శెట్టిబత్తుల తులసీదుర్గారావు, రొక్కాల నాగేశ్వరరావు, నూకపెయ్యి రాంబాబు, నూకపెయ్యి సత్యనారాయణ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



మామిడికుదురు, జూలై 14(ఆంధ్రజ్యోతి): మామిడికుదురుకు చెందిన శతాధిక వృద్ధురాలు అన్నంనీడి మహలక్ష్మి (101) సోమవారం మృతిచెందింది. తన పనులు తానే చేసుకునేదని, 25ఏళ్లుగా ఆమె ఒక పూటే భోజనం చేసేదని బంధువులు తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, ఎనిమిది మంది మనుమలు, 15మంది మునిమనుమలు ఉన్నారు.

సుదర్శన హోమానికి విరాళం

అంతర్వేది, జూలై 14(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్యం జరిగే నారసింహ, సుదర్శన హోమానికి కడపకు చెందిన డాక్టర్ ఇరగంరెడ్డి రామమనోహర్‌రెడ్డి-నారాయణి దంపతులు రూ.లక్ష విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ ఎంకేటీఎన్వీ ప్రసాద్ అందించారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదం అందించారు.

నదిలో దిగడం నిషేధం

మామిడికుదురు, జూలై 14(ఆంధ్రజ్యోతి): గోదావరికి వరద రావడంతో నదిలో దిగడం పూర్తిగా నిషిద్ధమని నగరం ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ తెలిపారు. నగరం పోలీసుస్టేషన్ పరిధి గోదావరి తీరప్రాంతాల్లో వరద ప్రభావం పెరుగుతోన్న నేపథ్యంలో నదిలోకి దిగి స్నానాలు చేయడం నిషిద్ధమన్నారు.

రాజీ అంటే ఇద్దరి గెలుపు

మధ్యవర్తిత్వంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

అమలాపురం టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అమలాపురం రెండో అదనపు జిల్లా కోర్టు సముదాయం ఆధ్వర్యంలో మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యవర్తిత్వ వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. అమలాపురం ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సుంకర శ్రీరేఖ ఆధ్వర్యంలో కోర్టు సముదాయం నుంచి ర్యాలీని ప్రారంభించారు. రాజీ అంటే ఇద్దరి గెలుపు. తక్కువ సమయం తక్కువ ఖర్చుతో సత్వర న్యాయం, అప్పీలు లేని శాశ్వత పరిష్కారం. మధ్యవర్తిత్వం. చక్కని బంధాల పరిష్కార మార్గం అంటూ ఈసువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ ప్లకార్డులు చేతబూని న్యాయవాదులు, విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీలోపాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ సీఐ పి.వీరబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి అజయ్‌కుమార్, నందెపు చిన వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, మిరియం స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

కాట్రేనికోన, జూలై 14(ఆంధ్రజ్యోతి):ప్రతి ప్రధానోపాధ్యాయుడు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని డీఈవో షేక్ సలీంబాషా, సమగ్రశిక్ష ఏపీసీ జి.మమ్మీ పిలుపునిచ్చారు. చెయ్యేరు శ్రీశ్రీనివాసా ఇంజనీరింగు కళాశాలలో సోమవారం ప్రారంభమైన లీడర్‌షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో హెచ్ఎంలకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమన్నారు. రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విధానంలో సాగుతున్న శిక్షణలో జిల్లా వ్యాప్తంగా 650మంది హెచ్ఎంలకు మూడు విడతల్లో శిక్షణ ఇస్తున్నట్టు ఏఎంవో పి.రాంబాబు వివరించారు. మాస్టర్ ఫెసిలిటేటర్స్ ఎ.రామచంద్రరావు, ఎస్.ఎస్. శ్రీధర్‌కృష్ణ, చిట్టినీడి నిరంజని, పోతుల శ్రీనివాసరావు, పీఎస్‌టీకే సుందరి, నంద్యాల విజయకుమారి, పి.శ్రీరామచంద్రమూర్తి శిక్షణ ఇచ్చారు. ఎంఈవోలు ఆర్.ఉదయభాస్కరరావు, సత్తి సత్యకృష్ణ పాల్గొన్నారు.

కోట శ్రీనివాసరావుకు ఘన నివాళి

పి.గన్నవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): స్థానిక అక్విడెక్టు వద్దబీజేపీ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు తిక్కా సత్తిబాబు అధ్యక్షతన సోమవారం సంతాప సభ నిర్వహించారు. ఈసభలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆరుమల్లి వీరభద్రరావు, చీకరమిల్లి శ్రీనివాసరావు, కుడిపూడి సూర్యనారాయణ, మేడిది సత్యనారాయణ, చిట్టినీడి రంగసాయి, కోటే శివాజీ, పసుపులేటి వెంకటేశ్వరావు, చీకరమిల్లి సుబ్రహ్మణ్యం, పితాని వెంకటేశ్వరరావు, కొండ వెంకటేశ్వరరావు, గంటా పెద్దిరాజు, తోలేటి సుబ్బారావు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి

రాజోలు, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజోలు గాంధీబొమ్మ సెంటర్‌లో రోడ్డు మార్జిన్‌కు ఇరువైపులా ఆక్రమించిన దుకాణాలను తక్షణమే తొలగించాలని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో తహశీల్దార్ సీహెచ్ భాస్కర్‌కు న్యాయవాది యాలంగి రమేష్ వినతిపత్రం అందజేశారు. ఆక్రమణల వల్ల ప్రతీరోజు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఈసందర్భంగా గ్రీవెన్స్‌సెల్‌కు డ్రైనేజీ 1, ఇరిగేషన్ 1, పోలీసు 1, గ్రామ పంచాయతీకి సంబంధించి ఒక దరఖాస్తు అందాయని తహశీల్దార్ భాస్కర్ తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థినులకు ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి హితవు

రాయవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి కోరారు. సోమవారం రాయవరం శ్రీరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశపు హాల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు, బాలికలు, విద్యార్థినిల భద్రత, రక్షణకు శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా ఆపదలో ఉన్నప్పుడు రక్షణ ఎలా పొందవచ్చనే అంశంపై అవగాహన కల్పించారు. రాయవరం హైస్కూల్, స్థానిక విజ్ఞాన్ స్కూల్ విద్యార్థినిలు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఉండవిల్లి రాంబాబు, హెచ్ఎం వి.శాంతి సునీత, ఎస్ఎంసీ ఛైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రదీప్తి


సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ విద్యాసాగర్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆత్రేయపురం, జూలై 14(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై విద్యార్థినీ, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. అంకంపాలెం జడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఉమెన్ గర్ల్ సేఫ్టీ సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉజ్వల భవిష్యత్‌కు నాంది కావాలన్నారు. సమావేశంలో ఎస్ఐ ఎస్.రాము, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అదనపు నీటిని విడుదల చేసి సాగుకు సహకరించాలి

ఇరిగేషన్ అధికారులకు నీటి సంఘాల అధ్యక్షుల వినతి

కె.గంగవరం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కోటిపల్లి, కూళ్ల నీటి వినియోగదారుల పంపిణీ సంఘాల పరిధిలో లాకుల వద్ద లెవెల్స్‌కు మించి నీటిని విడుదల చేసి ఖరీఫ్ సాగుకు సహకరించాలని ఆయా డీసీ పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కోటిపల్లి, కూళ్ల డీసీ పరిధిలోని పంట పొలాలకు ముఖ్యంగా కాలువ శివారు భూములకు సాగునీరు అందడం లేదు. నెల రోజులుగా సరైన వర్షాలు కురవకపోవడం, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పొలాలకు సాగునీరు అందడం లేదు. దీనిపై నీటి సంఘాల అధ్యక్షులు ఎనుముల గోపాలకృష్ణ, అచంట శ్రీను, చిట్టూరి సుబ్బారావు తదితరులు ఇరిగేషన్ అధికారులకు సమస్య తీవ్రతను వివరించి నీటిని ఎక్కువగా విడుదల చేయాలని కోరారు. దీనిపై ఇరిగేషన్ ఎస్.ఈ గోపీనాథ్, ఈఈ వీవీ రామకృష్ణ, ఏఈ సుందర్‌సింగ్‌లతో కలసి కూళ్ల లాకుల వద్ద నీటిమట్టాన్ని పరిశీలించారు. నీటి సంఘాల అధ్యక్షులతో మాట్లాడారు. బ్యాంక్ కెనాల్‌లో నీటి లభ్యతను పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించారు. బ్యాంక్ కెనాల్‌లో పెరిగిపోయిన గుర్రపుడెక్కను తొలగించి, అదనపు నీటిని సమకూర్చి సాగుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నీటి సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ చెప్పారు.


కూళ్ల లాకుల వద్ద నీటి సంఘాల అధ్యక్షులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ అధికారులు


రాయవరంలో జరిగిన సమావేశంలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

రాయవరం, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాయవరం మండల ప్రజా పరిషత్ సమావేశపు హాల్‌లో సోమవారం ఎన్నికల బూత్ లెవెల్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ శిక్షణలో భాగంగా బూత్ లెవెల్ అధికారులకు న్యూఢిల్లీలో శిక్షణ పొంది వచ్చిన మాస్టర్ ట్రైనర్ నాగంశెట్టి శివ పాల్గొని పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. బీఎల్‌వోలతో ప్రతిజ్ఞ చేయించి ధృవప్రతాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారి పి.కృష్ణమూర్తి, తహశీల్దారు ఐపీ శెట్టి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు పున్నమరాజు అవతార్ మహేర్‌బాబా, డిప్యూటీ తహశీల్దారు కె.భాస్కర్, రీసర్వే డీటీ ఐ.సంధ్య, పలువురు పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి

కపిలేశ్వరపురం, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గోదావరి వరదల పట్ల లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కేదార్లంక, అద్దంకివారిలంక గ్రామాల్లో ఆయన రెవెన్యూ సిబ్బందితో వరద పరిస్థితిని సమీక్షించారు. వరద పరిస్థితులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అధికారులను అప్రమత్తం చేశామని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వరద తగ్గుముఖం పట్టిందని ప్రజలు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ వెంట వీఆర్‌వోలు, సిబ్బంది ఉన్నారు.


కేదార్లంకలో తొగరపాయ వంతెన వద్ద వరద పరిస్థితిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

కూలీరేట్లు పెంచాలని రైసుమిల్లు జట్టు కార్మికుల ధర్నా

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 14 (ఆంధ్రజ్యోతి): రైసుమిల్లు జట్టు కార్మికుల కూలీరేట్లు పెంచాలని కోరుతూ ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు కార్మికులు ధర్నా జరిపారు. ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రామచంద్రపురం డివిజన్‌లోని రైసుమిల్లులో పనిచేస్తున్న జట్టు కార్మికులకు యాజమాన్యాలు తక్కువ కూలి రేట్లు చెల్లిస్తున్నాయన్నారు. అధికారులు కల్పించుకుని కూలీ రేట్లు పెంపునకు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పీజీఆర్ఎస్‌లో అందచేశారు. కార్యక్రమంలో మీసాల శ్రీను, చిట్టూరి శ్రీనివాసరావు, కోసూరి జగన్నాథం, భూమిరెడ్డి వీరవెంకట సత్యనారాయణ, కడియాల అప్పారావు, ఎం.గణేష్, కర్రి రామకృష్ణ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

అట్టహాసంగా త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

ద్రాక్షారామ, జూలై 14(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం యనమదల ప్రాథమిక సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. పీఏసీసీఎస్ వసతి భవనంలో పీఏసీసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా మాదాల ఆనందరావు ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా గుణ్ణం కృష్ణమూర్తి, రొక్కాల రామారావు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన ఆనందరావును మాజీ ఎంపీటీసీ సభ్యుడు విత్తనాల వెంకటరమణ, మాజీ పీఏసీసీఎస్ అధ్యక్షుడు విత్తనాల తారకం, కూటమి నాయకులు చింతపల్లి సత్తిబాబు, గుణ్ణం రామారావు, సలాది వీరబాబు, నాగేంద్ర తదితరులు అభినందించారు.

పరిమితికి మించి ఆటోలో ఎక్కిస్తే చర్యలు

ఆత్రేయపురం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్. రాము ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేశారు.


కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలి

జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

కొత్తపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వచ్చిన అయిదు అర్జీలను స్వీకరించి వారి నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. బొబ్బర్లంక ఏటిగట్టు ఆక్రమణలు తొలగించాలని, కొత్తపేట కౌశిక డ్రైన్ శుభ్రపరిచి ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదులో కోరారు. మండలానికి సంబంధించి మూడు సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ అధికారులకు అందించిన అర్జీని క్షేత్రస్థాయిలో వారి సమక్షంలో విచారించి ఆన్‌లైన్‌లో ఎండార్స్‌మెంట్ చేయాలని సూచించారు. జాప్యానికి తావులేకుండా వారి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఆర్డీవో పి.శ్రీకర్, తహశీల్దారు వై.రాంబాబు, డివిజన్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

కొత్తపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జేకేసీ, వికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ రాజు కోరారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సుమారు 10 కంపెనీలు జాబ్‌మేళా నిర్వహిస్తున్నాయన్నారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, పీజీ అర్హతలు కలిగిన వ్యక్తులు బయోడేటా, సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శాంతించిన గోదావరి

రావులపాలెం, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటితో గౌతమి, వశిష్టపాయల్లో వరదనీరు పోటెత్తి ప్రవహించింది. సోమవారం ఉదయం వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో లంక పొలాల్లో చేరిన వరదనీరు బయటకు పోతోంది. దీంతో ముంపుబారిన పడిన ఆయా పంట పొలాలు వరద నుంచి తేలుతున్నాయి.

నియోజకవర్గంలో జోరుగా ఖరీఫ్ వరినాట్లు

• 80 శాతం పైబడి పూర్తి • వెదజల్లే విధానంపై అన్నదాతల మొగ్గు

మండపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వరినాట్లు వెదజల్లే విధానంతోపాటు ఆకుమడులు, దమ్ము పనుల్లో ఆయా రైతులు తలమునకలై వున్నారు. పంట కాల్వలకు సాగునీరు విడుదల చేసినప్పటికీ, శివారు భూములకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. నియోజకవర్గ పరిధిలో కేశవరం, ద్వారపూడి, జెడ్.మేడపాడుతోపాటు మండపేట పట్టణం, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లో శివారు పొలాలకు సాగునీరు అందకపోవడంతో వ్యవసాయ పనులు మందకొడిగా నడుస్తున్నాయి. వర్షాలు కూడా ఆశించిన మేర కురవకపోవడంతో వ్యవసాయ పనులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరోపక్క వ్యవసాయ శాఖ అధికారులు ఈనెలాఖరు నాటికి వరినాట్లు పూర్తి చేయాలని సూచిస్తున్నారు. నియోజకవర్గం మొత్తం మీద 45,872 ఎకరాల్లో ఖరీఫ్ వరిసాగు చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంలో భారీ వర్షాలు, వరదల కారణంగా వేసిన నాట్లు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది తగినంత నీరందక వానలు కురవక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయంలో పెరుగుతున్న కూలీల ఖర్చులు, పెట్టుబడులు కూడా భారంగా మారుతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

80శాతం వరినాట్లు పూర్తి

నియోజకవర్గంలో 80 శాతం మేర వరినాట్లు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. ఈనెలాఖరుకు వరి నాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా వెదజల్లే విధానం పాటించాలని సూచిస్తున్నారు. ఈ నెలాఖరుకు వ్యవసాయ పనులు పూర్తి చేయాలని గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే రైతులు వరి నారుమడులు వేయడం పూర్తి చేశారన్నారు. వెదజల్లే విధానం ద్వారా ఆయా పనులు ముమ్మరం చేశారని తెలిపారు. రైతులకు పంట కాల్వల ద్వారా సాగునీరు అందించడంతో పాటు, వారికి అవసరమైన ఎరువులను కూడా వ్యవసాయశాఖ సిద్ధం చేసిందని ఆయన తెలిపారు.


కేశవరంలో ముమ్మరంగా జరుగుతున్న వరినాట్లు

రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి


ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు వెంకన్న

అలమూరు, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాలకు నియమితులైన పాలక వర్గాలు రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలని అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ సూచించారు. చింతలూరు సహకార సంఘం త్రిసభ్య కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన నల్లా వెంకన్న సోమవారం వారిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అలమూరు జనసేన నాయకులు సంగిత సుభాష్, గారపాటి శ్రీనివాస్‌చౌదరి, పెద్దిరెడ్డి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో, డీఎల్‌డీవో కార్యాలయాల నిర్మాణాలకు స్థల సేకరణ


జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వివరాలు చెబుతున్న దృశ్యం

కొత్తపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కొత్తపేటలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం, డివిజనల్‌స్థాయి అభివృద్ధి కార్యాలయం ఏర్పాటుకు భూ సేకరణకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ఏఎంసీ వద్ద ఉన్న భూములను ఆయన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి పరిశీలించారు. ఈ భూములకు సంబంధించి మూడు ఎకరాల స్థలం ఉన్నట్లు ఎమ్మెల్యే ఆయనకు తెలిపారు. ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కావల్సిన భూమి అందుబాటులో ఉందని గతంలో తన హయాంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కోసం మూడు ఎకరాలు సేకరించామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, తహశీల్దారు రాంబాబు, మార్కెట్ కమిటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి ఆదాయం రూ.5.24 లక్షలు

ఆత్రేయపురం, జూలై14 (ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.5,24,000 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి నార్కెడిమిల్లిపాలేనికి చెందిన బి.వెంకన్నబాబు, లోహిత దంపతులు రూ.1,01,116 విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు.




రామచంద్రపురం మండలం వెల్లలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న మంత్రి సుభాష్. పక్క చిత్రంలో కొత్తపేట మండలం పలివెలలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

ఉత్తమ పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యం

సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎమ్మెల్యే బండారు

ద్రాక్షారామ, జూలై 14(ఆంధ్రజ్యోతి): మెరుగైన పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని మంత్రి సుభాష్ అన్నారు. సోమవారం రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొని పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. రామచంద్రపురం పట్టణంలోని 10, 11 వార్డుల్లో మంత్రి సుభాష్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను, కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీ సభ్యులు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భయానక వాతావరణం నుంచి భరోసా వైపు..

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో గ్రామాల్లో సైతం భయానక వాతావరణం ఉండేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రశాంత వాతావరణం నెలకొని రాష్ట్రాభివృద్ధికి భరోసా కల్పించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. పలివెల గ్రామంలో సోమవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సాదే లక్ష్మీశ్రీనివాస్, గనిశెట్టి వీరేష్, చవల జగన్నాథం, నల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


నాట్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థినుల ప్రతిభ

ఆలమూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల విశాఖలో జరిగిన ఆల్ ఇండియా క్లాసికల్ అండ్ ఫోక్ డాన్స్ పోటీల్లో ఆలమూరు శ్రీసిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారు. సినీ క్లాసికల్ డాన్స్ జూనియర్స్ విభాగంలో డి.కావ్యశ్రీ ప్రథమస్థానం, క్లాసికల్ గ్రూప్ విభాగంలో ద్వితీయస్థానం సాధించారు. నిడదవోలు బ్రాహ్మరి కూచిపూడి నాట్య నిలయంలో జరిగిన పోటీల్లో సీహెచ్ ప్రణీత, కె.శరణ్య, టి.మణి, ఐ.చైత్రిక ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది. సోమవారం స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిలను స్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

వరదనీటిని మళ్లించేందుకు తూరల ఏర్పాటు

అలమూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): మూలస్థానం అగ్రహారం నుంచి లంక భూముల్లోకి వెళ్లే మార్గంలో వరదల సమయంలో వచ్చే నీటి వల్ల లంక భూములు కోత గురికావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎన్నికల సమయంలో ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావును పలువురు రైతులు కోరారు. అప్పట్లో ఆయన ఇచ్చిన హామీ మేరకు తూరలను ఏర్పాటు చేసే పనులు సోమవారం ప్రారంభించారు. వీటిని వేయడం వల్ల లంక భూములకు రక్షణగా ఉంటుందని ఎప్పటికప్పుడు నీరు దిగువకు వెళ్లిపోతుందని రైతులంటున్నారు. మండల పరిషత్ నిధుల నుంచి రూ.5లక్షలు, స్థానికులు రూ.3లక్షలు నిధులు సమకూర్చడంతో తూరలను ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం ఎంపీడీవో ఎ.రాజు వాటి పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దిలీప్, విశ్వనాద్‌లతోపాటు కూటమి నాయకులను రైతులు కోరారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

కొత్తపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): దేశానికి అంబేడ్కర్ అందించిన సేవలు నిరుపమానమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం స్థానిక రెడ్డప్పపేటలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్‌తో కలిసి ఎమ్మెల్యే బండారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, బి.వెంకటరమణ, వెంకటేశ్వరరావు, పల్లికొండ సుధీర్‌కుమార్, వాసంశెట్టి సత్యనారాయణ, శిల్పి రాజకుమార్ వడయార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి మోసాన్ని ప్రజలకు తెలియజెప్పాలి

ద్రాక్షారామ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలు అమలుచేయని కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు తెలియజెప్పాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్ కోరారు. సోమవారం రామచంద్రపురం మండలం హసన్‌బాదలో మండల అధ్యక్షుడు పోలినాటి ప్రసాద్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవానీ, ఏపీఐడీసీ మాజీ డైరెక్టరు వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.